వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 21, జూన్ 2024
16 పేజీలు




# ముంపు ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ టిఎస్ దివాకర
- మండలంలో సుడిగాలి పర్యటన
- వచ్చే మూడునెలలు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి
- మిషన్ భగీరథ మొబైల్ సర్వే పరీశీలన
- పాలెం ప్రాజెక్ట్ స్థితిగతులపై ఆరా



**వెంకటాపురం(నూగూరు) ప్రభాతవార్త:** మండల పర్యటనలో భాగంగా అయన భాద్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి మండలంలో కలెక్టర్ దివాకర టిఎస్ పర్యటించారు ఈసందర్భంగా

# రణరంగం



## గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం రచ్చ రచ్చ

- కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధం
- కళాతోరణంపై రగడ
- బడ్జెట్ పత్రాలు చించివేత
- కార్పొరేటర్ల ఆందోళన మధ్య బడ్జెట్ ఆమోదం
- రూ.650 కోట్ల బడ్జెట్ అంచనా
- బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అవమానం
- గేటు బయటే వారి వాహనాల నిలిపివేత
- భారీ సంఖ్యలో పోలీసుల మోహరింపు

2 లో..

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** గ్రేటర్ వరంగల్ మునిసిపల్ బడ్జెట్ సమావేశం రణరంగాన్ని తలపించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య మాటల యుద్ధమే నడిచింది. అవినీతి మేయర్ గద్దె దిగాలంటూ బీఆర్ఎస్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు ప్లే కార్డులు ప్రదర్శించి నిరసనలు తెలిపారు. తెలంగాణ రాజ ముద్ర నుంచి కాకతీయ కళాతోరణం తొల గించకుండా ఉండేలా తొలుత తీర్మాణం చేయాలని, తర్వాత బడ్జెట్‌పై చర్చ కొనసాగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పట్టుబట్టారు. దీంతో మొదలైన రగడఅధ్యంతం రణరంగంగానే కొనసాగింది. అలాగే మేయర్ గుండు సుధారాణి బడ్జెట్ ప్రవేశపెట్టకుండా బీఆర్ఎస్, బీజేపీ నేతలు పెద్ద ఎత్తున అడ్డుకున్నారు. బడ్జెట్ పత్రాలను చించివేశారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లకు బీజేపీ కార్పొరేటర్లు తోడుగా నిలవడంతో సమావేశం రసాభాసగా మారింది. కౌన్సిల్ హాల్ పరిసరాల్లో పెద్ద ఎత్తున్న పోలీసులు మోహరించారు. కౌన్సిల్ హాల్ తమ ఆధీనంలోకి తీసుకుని కార్పొరేటర్లు మినహా అక్కడి నుంచి మిగతా వారిని పంపించారు.

**బీఆర్ఎస్ నేతలకు చుక్కెదురు..** అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మేయర్, కలెక్టర్, కమిషనర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల వాహనాలను కౌన్సిల్ సమీపం వరకు అనుమతించిన పోలీసులు బీఆర్ఎస్ నేతల వాహనాలను మాత్రం గేటు బయట నిలిపివేశారు. దీంతో వారు కాలినడకన కౌన్సిల్‌హాల్‌కు వెళ్లారు. అలాగే సమావేశ మందిరంలో బీఆర్ఎస్ నేతలను పోలీసులు తనిఖీ చేసి పంపడంపై అసహనం వ్యక్తం చేశారు.

**ఆందోళన మధ్య ఆమోదం..** బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు బడ్జెట్ సమావేశాన్ని




# శిథిలావస్థలో ఉన్న మానుకోట వ్యవసాయ మార్కెట్

- అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పనిచేస్తున్న ఉద్యోగులు
- రైతులు విశ్రాంతి భవనంలో కూర్చొవాలంటే భయం
- గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు
- నూతన ప్రభుత్వంలోనైనా మార్కెట్ పూర్వవైభవం వచ్చేనా..!

8 లో..

**మహబూబాబాద్, ప్రభాతవార్త** మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ భవనాన్ని 1979లో ఆనాటి చైర్మన్ వంకాలపాటి రంగయ్య భవననిర్మాణం చేపట్టారు. అన్ని హంగులతో నిర్మించి, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో వారికి విశ్రాంతి గదిని కూడా ఏర్పాటు చేయించారు. కాగా ఆ భవనం నేడు శిథిలావస్థకు చేరుకుంది. అప్పట్లోనే రెండు ఫ్లోరులు నిర్మించి పైన మార్మెట్ చైర్మన్ చాంబర్, కిందిబాగంలో మార్కెట్ సిబ్బందికి ఇలా ఎవరికి

# గొత్తి కోయగూడెంలో పర్యటించిన జిల్లా పోలీస్ బాస్



## తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న గొత్తికోయల సమస్యను పరిష్కారం చేస్తాం : జిల్లా ఎస్పీ డా.శబరిష్



**ములుగు క్రైం, ప్రభాతవార్త:** నేటినాగరిక ప్రపంచానికి దూరంగా దట్టమైన అడవిలో నివాసం ఉంటూ కనీస వసతులైన విద్యుత్ లేకుండా జీవనం కొనసాగిస్తున్న గుత్తి గుంపు ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా జిల్లా ఎస్పీ డా.శబరిష్ ఐపిఎస్ ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం, పస్రా పరిధిలో గల బూడిదగడ్డ గుత్తి కోయగూడెంను సందర్శించారు. బూడిదగడ్డలో నివాసం ఉంటున్న ప్రజలతో మమేకమైన జిల్లా ఎస్పీ వారి యొక్క సమస్యలపై దృష్టి సారించారు. అక్కడ నివాసం ఉంటున్న వారు ప్రధానంగా త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నట్టు ఎస్పీ గుర్తించారు. త్రాగునీటి సమస్య తీర్చుటకు కృషి చేస్తామని, వర్షాకాలం వస్తున్నందున మలేరియా, ఇతర జ్వరాలు, సీజనల్ వ్యాదుల పట్ట జాగ్రత్తలు వహించాలని వారికి అవగాహన కల్పించారు. అనారోగ్యంతో ఉన్నవారికి అవసరమగు

# మితిమీరిన వేగంతో యువత ప్రయాణం

8లో

## రోడ్లపై వాహనాలతో విన్యాసాలు చేస్తున్న యువత

**పరకాల-ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో రోడ్లపైకి వాహనాలను తీసుకొని మైనర్‌లు,యువత విచ్చలవిడిగా మితిమీరిన వేగంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలను నడుపుతున్నారు.రోడ్లపై యువకులు చేసే విన్యాసాలతో ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.తాజాగా పరకాల పట్టణంలో ఓ యువకుడు తనతో పాటు మరో

# అడవిలో ప్రయాణికులకు తప్పని కష్టాలు..!

**-వర్షాలకు రోడ్లపై చెట్లు పడడంతో నిలుస్తున్న రాకపోకలు**
**-కుండ పోత వర్షంలో సైతం పోలీసుల సేవలు**
**-ఎస్పై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో అడవిలో సేవలు భేష్**
**-ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు**
**-అడవిలో చిక్కుకున్న కలెక్టర్**

మేడారం, ప్రభాతవార్త :

అడవిలో ఎక్కడ గాలి దుమారానికి చెట్లు విరిగి పడి ప్రయాణికులకు ఆటంకం అని తెలిస్తే తన బలగాలతో ఎస్పై శ్రీకాంత్‌రెడ్డి క్షణంలో ఉంటున్నారు.ఈ మాట మనం చెప్పడం కాదు ... రోడ్డు వెంబడి వెళ్ళే ప్రయాణికులే అభినందిస్తున్నారు. కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. తడుస్తూ తన కర్తవ్యాన్ని నెరవేర్చడం మామూలు విషయం కాదు.





తాడ్వాయి-పస్ర మధ్యలో చిన్నబోయినపల్లి, తాడ్వాయి మధ్యలో గురు వారం మధ్యాహ్నం చెట్టువిరిగి పడింది. ఎర్రటి ఎండ భగభగమని మంటలు చిమ్ముతుంది గాలి దుమారానికి రోడ్డుపై చెట్టు పడింది. ప్రయాణికుల వాహనాలు నిలిచాయి.

**-క్షణంలో చేరుకున్న పోలీసులు**

చెట్టు విరిగి పడిన దగ్గరకు తాడ్వాయి పోలీసులు చేరుకున్నారు. చిన్న చిన్న కొమ్మలను తొలగించారు.అది కష్టమైన పని అని తెలుసుకుని అయిన ప్పటికీ సాధ్యమైనంత వరకు సేవలందించారు. ఇంతలో తాడ్వాయికు చెందిన యువ సైనికుడు గున్ను తన మిషన్ చేరుకుంది. ఇతనిని పోలీసులు పిలి పించారు. ఇంకా తొందరగా విరిగిన పెద్ద చెట్టును తొలగించారు. పోలీసుల సేవలను చూసిన వాహనాలలోని ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు అభినందించారు. ఎండకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఊపిరి పీల్చుకున్నారు.

**-అడవిలో చిక్కుకున్న కలెక్టర్**

అడవిలో ములుగు కలెక్టర్ దివాకర్ చిక్కుకున్నారు. ఏటూరునాగారంలో పనులు ముగించుకుని మలుగుకు తిరుగు ప్రయాణం అయ్యారు. చిన్నబోయినపల్లి వైపున తాడ్వాయికు సమీపంలో చెట్టు విరిగి పడిన వద్దకు చేరు కున్నారు. ఎటు చూసినా రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల దూరం వరకు బస్సులు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి. ఎండ తీవ్రతకు ప్రజలు వాహనాల నుంచి దిగి రోడ్డుపై నిలిచారు. ఆ విషయం చూసిన కలెక్టర్ ఆర్ అండ్ బీ శాఖ పోలీసులు నేషనల్ హైవే అధికారులకు మొబైల్ ద్వారా సమాచారం తెలిపారు. రోడ్డుపై పడిన చెట్టును ఇంత లోపలా తాడ్వాయి పోలీసులు మిషన్ సహాయంతో ముక్కలుముక్కలుగా నరికి రోడ్డుపై నుంచి తొలగించారు. కలెక్టర్ ఈ పనులను చూసి పోలీసు సేవలు ఆ యువకుడు ఎంతో సహాయపడ్డారని అభినందించారు.

# రణరంగం

### మొదటి పేజీ తరువాయి

ఆందోళన మధ్య ఆమోదం..

బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు బడ్జెట్ సమావేశాన్ని వ్యతిరేకించినప్పటికీ 1/3 కోరం ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లతో బడ్జెట్ ఆమోదం పొందింది. సభ్యుల ఆందోళన మధ్య 2024-25 వార్షిక సంవత్సరానికి రూ.650.12కోట్ల అంచనాలతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఇందులో రూ.237.20 కోట్ల సాధారణ పనుల ద్వారా రూ.410.10 కోట్లతో వివిధ










కాంట్రాక్టుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు.

# స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### : టిడిపి నేత బక్కిన నర్సింహులు

చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోగా గ్రామ గ్రామాన టిడిపిని మరింత బలోపేతం చేసి అధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాటుపడాలని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కిన నర్సింహులు అన్నారు. మండలం లోని అల్లాపురం, పీపల్‌పహాడ్, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో టిడిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ కుందారపు కృష్ణమాచారి, నియోజవకర్గ ఇంచార్జీ, మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక స ంస్థల్లో బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ఒక్క తాటిపైకి వచ్చి ఎంపిక చేయాలన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో సైతం టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అల్లాపురం టిడిపి అధ్యక్షుని గా సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, పీపల్‌పహాడ్ అధ్యక్షునిగా నూనె వెంక టేశం, డి.నాగారం గౌరవ అధ్య క్షునిగా జక్క మోహన్‌రెడ్డి, అధ్యక్షునిగా ఉపేంద్ర చారి, కొయ్యలగూడెం అధ్యక్షునిగా బోనగిరి కుమార్‌లను నియ మించారు. అనంతరం నాగారంలో బింగి అంజయ్య స్మారక స్తూపానికి పూల మలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, పాశం రఘుపతి, గోవిందాచారి, యాట వెంకటేశం, సుంకరి జంగయ్య, తడక కోటేశ్వర్, కృష్ణ, తేజ, సిలివేరు రాజు, సుబ్బారావు, రాంరెడ్డి, గట్టు లింగస్వామి, బింగి మహేష్, కుడికాళ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.



# సిసి రోడ్డు మంజూరుకై ఎమ్మెల్యే కుంభంకు వినతి

బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాముని గుండ్లతండా పరిధిలోని గనేగాని తండా నుంచి కోట్ల తండా వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు బానోతు గోపి నాయక్ గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా గోపి నాయక్ మాట్లాడుతూ సుమారు 500 మీటర్ల సిఐ రోడ్డు అవసరం ఉండగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్

బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల్లో 2024-25 విద్యా సం.రానికి గాను 4వ తరగతి ప్రవేశాలకు బీబీనగర్ మండల స్థాయి సెలెక్షన్స్ ఈ నెల 22న ఉదయం 10 గంటలకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల నందు ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ కన్వనర్ ఇఓటి సంగీత ఆధ్వర్యంలో ఎంపిక జరుగనుంది. ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు వయస్సు ధృవీకరణ పత్రాలు, 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్లు, 5 పాస్ ఫోటోలు వెంట తీసుకుని శారీరక సామర్థ్య పరీక్ష పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 4వ తరగతిలో చేరబోయే వారు తేదీ 1.09.2015 నుంచి తేదీ 31.08.2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. ప్రవేశం పొందే నాటికి 2023-24 విద్యా సంవత్సరంలో 3వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. పూర్తి వివరాల కోసం ఎంఇఓ కార్యాలయంలో కార్యాలయ సమయాల్లో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సెలక్షన్ కమిటీ కన్వీనర్ తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల దందాను అరికట్టాలి

చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త



కార్పోరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులను నిర్ణయించి పేద ప్రజలను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని ఎన్ఎస్‌యుఐ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ రాచకొండ భార్గవ్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ప్రైవేటు పాఠ శాలల యాజమాన్యం డొనేషన్లు, అడ్మిషన్లు, స్టేషనరీల పేరా అధిక ధరలకు పాఠ్య పుస్తకాలను విక్రయిస్తూ మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పేదలను దోపిడికి గురి చేస్తున్న యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుని పాఠశాలల గుర్తింపు రద్దు చేయా లన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బోయ నవీన్, మున్సిపల్ నాయకులు ఎర్ర శ్రీధర్, ఎర్ర శ్రావణ్, ఎండి.ముజా హిద్, దాకోజు అజయ్‌కుమార్, నాగులవంచ సాయికుమార్, మధు, శివ, శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఐసెట్, బిఎడ్ ప్రవేశ ఫలితాల్లో మాతృశ్రీ విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్, జూన్ 20 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన గుండు నిఖిత ఇటీవల వెలువడిన ఐసెట్ ప్రవేశ ఫలితాల్లో 85వ ర్యాంకు సాధించగా, సయ్యద్ అమీషా బేగం బిఎడ్ ప్రవేశ ఫలితాల్లో 282వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను కనపర్చారు. కాగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపల్ బి.మహేందర్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందిస్తూ ఘనంగా సత్కరించారు.



# చినుకు పడితే చిత్తడిగా మారుతున్న బస్టాండ్

గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త

చాలా కాలం తర్వాత కొత్తగా ముస్తాబై ప్రయాణీకులకు తన సేవలను పునరుద్ధరించిన గూడూరు బస్టాండ్ మరి కొన్ని సమస్యలకు ఇంకా నెలవుగానే ఉంది. కొన్నేళ్లపాటు నిరుపయోగంగా ఉన్న ఈ బస్టాండ్ ఇప్పుడిప్పుడే ప్రయాణీకులకు అందుబాటులోకి వస్తోంది. బస్టాండ్ ప్రాంగణానికి, భవనాలకు ప్రత్యేక మరమ్మతులు చేపట్టి ఒక రూపుకు తెచ్చిన ఆర్టీసి అధికారులు ఈ మార్గంలో నడిచే బస్సులన్నింటినీ బస్టాండ్‌లోకి వెళ్లే దిశగా చేపట్టిన కసరత్తులో విజయవంతం కాగలిగారు. రాత్రి పగలు తేడా లేకుండా ప్రస్తుతం బస్సులన్నింటినీ బస్టాండులోకి తీసుకువెళుతున్నారు. దీంతో ప్రయాణీకులు కూడా రోడ్లపై బస్సుల కొరకు వేచి చూసే దయనీయ స్థితి నుండి బయటపడ్డారు. బస్టాండులోకే వెళ్లి తాము ఎక్కాల్సిన బస్సుల కొరకు నిరీక్షిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా కొత్తగా మరో సమస్య తలెత్తింది. బస్టాండ్‌ను బాగు చేసిన సమయంలో కొంత పర్యవేక్షణ లోపం వల్ల చోటు చేసుకున్న నిర్లక్ష్యం ప్రస్తుతం మరో ఇబ్బందికి దారి తీస్తున్నది. మరమ్మతులలో భాగంగా బస్టాండ్ గ్రౌండ్‌ను కూడా చదను చేసారు. అదికాస్తా ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు చిత్తడిగా మారుతున్నది. నాణ్యమైన మొరం పోయకపోవడం వల్లనే వర్షం పడితే ప్రాంగణం బురదమయంగా మారుతున్నదని స్థానికులు చేస్తున్న ఆరోపణ! బస్టాండ్ ఇన్‌గేట్ నుండి మొదలు పెడితే ఔట్ గేట్ వరకు కూడా ప్రాంగణం వర్షానికి బురదమయంగా మారుతున్నది. దీంతో ప్రయాణీకులు బురదలో బస్టాండ్‌లోకి చేరుకోవడానికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ఆరంభం తర్వాత అప్పుడప్పుడు ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్న క్రమంలో గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి బస్టాండ్ ప్రాంగణం చిత్తడిగా మారింది. గ్రౌండ్ లెవలింగ్ ఏ విధంగా చేసారో తెలియదు కానీ వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తే పరిస్థితి మాత్రం తప్పడం లేదు. భారీ వర్షాలు కురిస్తే బస్టాండు పరిస్థితి ఇంకా ఏవిధంగా తయారవుతుందోనని ప్రయాణీకులు వాపోతున్నారు. బస్టాండ్ ప్రాంగణం బురదమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యల దిశగా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. నాణ్యమైన మొరం లేదా క్రషర్ డస్ట్ పోయించైనా వర్షం కురిస్తే ప్రాంగణం బురదమయం కాకుండా ఉండేలా చూడాలని, లేదంటే కంకర ఉపయోగించైనా బురద కాకుండా చూడాలని ప్రయాణీకులు కోరుతున్నారు.



# పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతం చేయాలి

## అంగన్వాడీ టీచర్లకు శిక్షణా శిబిరాలు ప్రారంభం



గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వప్రాథమిక విద్య కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అంగన్వాడీ టీచర్లు సిద్ధం కావాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్అజ్మీ కోరారు. పునరుద్ధరించిన పూర్వప్రాథమిక విద్య కార్యక్రమంపై అవగాహన కలిగించేందుకు గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో దశల వారీగా నెలరోజుల పాటు నిర్వహించనున్న శిక్షణాశిబిరాల నిర్వహణలో భాగంగా గూడూరు శివారు వద్దెరగూడెంలోని రైతువేదిక భవనంలో గురువారం ఏర్పాటు చేసిన తొలి శిక్షణ శిబిరాన్ని సిడిపిఓ ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ శిబిరాల్లో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా నేర్చుకున్న అంశాల ఆధారంగా ప్రభుత్వ మార్గదర్శనాలను పాటిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు, ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో నిర్వహిస్తున్న 209 అంగన్వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లకు వచ్చే నెల 14 వరకు ఆరు దశల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణా శిబిరాల్లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తారన్నారు. ప్రతి శిబిరంలో 35 మంది టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రీస్కూల్ కరికులంపై అంగన్వాడీలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించడమే ఈ శిక్షణా శిబిరాల లక్ష్యమన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ సెంటర్లన్నింటిలో కొత్త కరికులం అమలు చేసేందుకు ప్రభుత్వం కొత్త ప్రణాళిక చేపట్టిందన్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ స్కూల్స్‌గా మార్చి చిన్నారులకు నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతులు నిర్వహించనున్న క్రమంలో ఆ దిశగా అంగన్వాడీ టీచర్లను సిద్ధం చేసేందుకు శిక్షణ శిబిరాలను కొనసాగిస్తున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా మార్గదర్శన పుస్తకాలను ఆవిష్కరించారు. శిక్షణ శిబిర ప్రారంభ కార్యక్రమంలో ప్రాజెక్టు సూపర్‌వైజర్లు అనిత, రామలక్ష్మి, జ్యోతి, విజయకుమారి, మాస్టర్‌ట్రైనర్లు కళావతి, సుగుణ, జ్యోతి, బ్లాక్ కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.




## 9600 మందికి ఆల్బెండజాల్ మాత్రలు

గూడూరు, జూన్ 20, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలో 9600 మందికి ఆల్బెండజాల్ మాత్రలు వేసినట్లు ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు తెలిపారు. అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని 60 పాఠశాలలు, 63 అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మాత్రలు పంపిణీ చేయగా ఈ కార్యక్రమాన్ని చంద్రుగూడెంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎంపిటిసి కత్తి స్వామి, ఎంపిడిఓ వీరస్వామిలు లాంఛనంగా ప్రారంభించినట్లు వైద్యాధికారిణి తెలిపారు. పిహెచ్‌సి పరిధిలో 9857కి మాత్రల పంపిణీ లక్ష్యం కాగా 8378 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని 16 పాఠశాలలు, 39 అంగన్వాడీ కేంద్రాల్లో 1212 మందికి అల్బెండాజాల్ మాత్రలు వేసి 90శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ లవరాజుతోపాటు రెండు పిహెచ్‌సిలకు చెందిన హెల్త్ సూపర్‌వైజర్లు, హెచ్‌ఎలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ చేయాలి

పరకాల, జూన్ 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే డిసెంబర్ 9లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని,ఇచ్చిన గడువులోగా మాట నిలబెట్టుకోకుండా మళ్లీ ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని మాట మార్చారని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 సమీపిస్తున్న నేపథ్యంలో రుణమాఫీకి సంబంధించిన రేషన్ కార్డులు, పాసు బుక్కులకు ప్రభుత్వం లింకు పెడుతుందంటూ రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఎలాంటి షరతులు విధించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా బకాయి పడిన రైతులందరికీ రూ.2లక్షల రుణాన్ని బేషరతుగా మాఫీ చేయాలని సారంగపాణి డిమాండ్ చేశారు.సీనియర్ నాయకులు, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి రైతు రుణమాఫీకి ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ జరిగేలా కృషి చేసి రైతుల మన్ననలు పొందాలని సూచించారు.

# నులి పురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

## -కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్

పరకాల, జూన్ 20, ప్రభాతవార్త

నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత,ఆరోగ్య సమస్యలు దూరమై సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ విద్యార్థులకు సూచించారు.పట్టణంలోని సిఎస్ఐ సెంటర్ 2 ఎస్సీ కాలనీ అంగన్వాడీ సెంటర్‌లో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం నులి పురుగులను రూపుమాపేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.19 ఏళ్లలోపు పిల్లలందరికీ మందులు వేయించడం జరుగుతుందన్నారు.నులి పురుగులు చాలా ప్రమాదకం`మన్నారు.వీటివల్ల రక్తహీనత ఏర్పడి పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పేర్కొన్నారు.ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు నులి పురుగులను నివారించవచ్చునన్నారు.ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.ఈ సందర్భంగా పలు సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మడికొండ భాగ్య, ఆశ వర్కర్లు మడికొండ కవిత, మడికొండ సుధా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ అందరి బాధ్యత-కౌన్సిలర్ రజినీ నవీన్..

పరకాల మున్సిపాలిటీ 13వ వార్డులో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల,జ్యోతి కాన్వెంట్ స్కూల్‌లో కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రజినీ నవీన్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారని పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని 1 నుండి 19 సం.లోపు పిల్లలపై నులిపురుగుల ప్రభావం ఉంటుందన్నారు.ఆహార విషయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపడం అవసరం అని,అలాగే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అవసరం అని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రలు(ఆల్బెండజోల్ టాబ్లెట్) సకాలంలో పిల్లలకు వేయించడం ద్వారా నివారించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల యాదవ వాడలో ఎన్‌ఆర్‌ఇజియస్ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలల్లో భాగంగా గురువారం సీసీరోడ్ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..కాటారం గ్రామ పంచాయతీకి సుమారుగా రూ.2కోట్లకు పైగా నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలు, బోరవెల్స్ అనేక కమ్యూనిటీ హాళ్లకు పెద్ద ఎత్తున నిధులు సమకూర్చిన ఘనత మంత్రి శ్రీధర్‌బాబు, దుద్దిళ్ల శ్రీనుబాబులకే దక్కుతుందని అన్నారు. గత పది సంవత్సరాలు వెనుకబడినటువంటి కాటారం గ్రామ పంచాయతీని అన్ని రకాల హంగులతో ఉత్తమ గ్రామ పంచాయతీగా చేసే దిశగా శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుల నాయకత్వంలో కార్యచరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, కొట్టె ప్రభాకర్, చీమల రాజు, కొట్టె శ్రీహరి, చీమల సత్యం, కొట్టె జనార్ధన్, జాడీ రాజేష్, ఎండి బషీర్ ఖాన్, కొమురయ్య యాదవ్, గోనె మహేష్, బీసుల నరసయ్య, కొట్టె బాబు, అక్కల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






## రూ.2లక్ష యాభై వేల ఎల్‌ఓసి అందజేత

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజక వర్గంలోని కాటారం మండల కేంద్రంలోని ఇప్పలగూడెంకు చెందిన దుర్గం దేవపాలకి రూ.2లక్షల యాభై వేల ఎల్‌ఓసిని మంజూరు చేసి ఇప్పించారు. ఈసందర్భంగా న్యూరో సర్జరీకి సంబంధించిన ఎల్‌ఓసిని నిమ్స్ ఆసుపత్రిలో అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంత్రి శ్రీధర్‌బాబుకి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకు, వారి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం కాటారం ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది కాటారం మండలకేంద్రంలోని కేంబ్రిడ్జి పాఠశాలతో పాటు కాటారం ప్రైమరీ పాఠశ్శాల(ఎస్సీ వాడ), అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ఆయా పాఠశాలల్లో మాత్రలు వేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 0-19సంవత్సరాల వయస్సుగల వారికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని తెలిపారు. కేంబ్రిడ్జి పాఠశాల యాజ మాన్యం, సిబ్బంది, ఆశా వర్కర్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

కాటారం మండలం దామరకుంట గ్రామ అంగన్వాడీ కేంద్ర ఆధ్వర్యంలో గురువారం అంగన్ వాడి బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రం చేర్పడం వలన విద్యతో పాటు ఆటపాటలతో పోషక ఆహారం అందించడం జరుగుతుందని, మూడు సంత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు త్రివేణి, కౌసల్య, ఆశాలు సంధ్యారాణి, వసంత, శైలజ, యూత్ నాయకులు ఎనగంటి తిరుపతి రెడ్డి, రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### -ఎంపీపీ పున్నం లక్ష్మి రవి

### విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ

రేగొండ, జూన్ 20, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీపీ పున్నం లక్ష్మి రవి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం నుంచే ఉచిత వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని. అనంతరం వైద్యాధికారిని డాక్టర్ శుభాభినందనలు మాట్లాడుతూ పిల్లల శారీరక ఎదుగుదలకు సంబంధించి డీ వార్మింగ్ టాబ్లెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులలో నులిపురుగుల నిర్మూలన కొరకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తే ఆల్బెండజోల్ మాత్రమే ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అనీమియా నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలు బాగా ఉపయోగపడతాయని అన్నారు. మండల పరిధిలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్వాడి సెంటర్లలో మొత్తం 5970 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉండగా అందరికి ఆల్బెండజోల్ మాత్రలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లింగారెడ్డి, ఏఎన్ఎంలు యాదలక్ష్మి, రమ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ చైర్మన్ గా మునిగాల రమేష్?

### -నేడు గణప సముద్రం మత్స్య సొసైటి చైర్మన్ ఎన్నిక

గణపురం, జూన్ 20, ప్రభాతవార్త

గణపురం సముద్రం సరస్సు మత్స్య సొసైటి చైర్మన్ గా మునిగాల రమేష్ ఎన్నిక కానున్నట్లు తెలుస్తుంది...బుధవారం ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ముగియడంతో శుక్రవారం అధికారులు చైర్మన్ ఎన్నిక చేపట్టనున్నారు. మొత్తం సొసైటీ పరిధిలో 9 మంది డైరెక్టర్లు ఉండగా అందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు కావడంతో చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగనుంది. గతంలో చైర్మన్ గా పనిచేసిన మునగాల రమేష్ కు అవకాశం ఉంటుందని అందరూ చర్చించుకుంటున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి అందరూ కట్టుబడే అవకాశం ఉండనుండగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం చైర్మన్ పేరును ప్రకటించనున్నారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న పుట్ట మధూకర్

మహాదేవపూర్(కాటారం), జూన్ 20, ప్రభాతవార్త



పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి- పుష్పలతల మనవని నామకరణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ -శైలజ దంపతులు హజరై ఆశీర్వదింపజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస రావు, మహాదేవ పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహాదేవపూర్, మల్హర్‌రావు మం డలాల మహిళా అధ్యక్షురాళ్ల అరుణ, పంతకాని చంద్రకళతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా పోడు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవు

### -కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్, అటవీశాఖ అధికారులతో గురువారం పోడు భూములకు సంబంధించి సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఎవరైనా నూతనంగా పోడు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈసమావేశంలో కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం, మహాముత్తారం(అడవిముత్తారం), కొయ్యూర్, మహాదేవపూర్, పలిమెల ఎస్సైలు మ్యాక అభినవ్, మహేందర్ కుమార్ యాదవ్, వడ్లకొండ నరేష్, పవన్, తమాషరెడ్డి , అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ కాళోజీ జంక్షన్‌లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 5 తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4వ విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ వచ్చిన 67 మందిలో 6గురు హర్యానాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్షకు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్‌కు చెందిన ముఠా 35మంది విద్యార్థుల నుండి రూ.30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవమారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. కేంద్రం అసమర్థత, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. దీనిపై ప్రధాన మంత్రి మోడీ నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.అశోక్ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల భిక్షపతి, భాషబోయిన సంతోష్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్ నాయక్, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, సుదర్శన్, కండె నర్సయ్య, రాజమణి, అనుకారి అశోక్, లక్ష్మి పాల్గొన్నారు.




## టీజీఎస్ఆర్‌టిసి వరంగల్ నూతన రీజినల్ మేనేజర్‌గా డి.విజయభాను నియమాకం

ప్రభాతవార్త-బాలసముద్రం:



టీజీఎస్ఆర్టీసీ వరంగల్ నూతన రీజినల్ మేనేజర్‌గా డి. విజయ భాను బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్)గా పనిచేస్తున్న విజయభాను పదోన్నతిపై వరంగల్ రీజినల్ మేనేజర్‌గా పనిచేస్తున్న జాస్తి శ్రీలత బదిలీపై రీజినల్ మేనేజర్‌గా వెళ్లారు. నూతన రీజినల్ మేనేజర్‌ను డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్(ఓ) మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు(ఎం)లు సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఆఫీస్ ఈ భాస్కర్, వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపో మేనేజర్లు వంగల మోహన్ రావు, జి.సురేష్, ధరమ్ సింగ్‌లతో పాటు కార్గో ఏటీఎం పవన్ కుమార్, ఆర్ఎం ఆఫీస్ పిఓ రామ్మోహన్‌లు ఆర్ఎం ఆఫీస్ స్టాఫ్ నూతన రీజియన్ మేనేజర్‌కి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

## గంగిళ్ళ లింగారెడ్డి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

పేద ప్రజల హక్కుల కొరకు తన జీవితకాలం నిబద్ధతతో కృషిచేసిన లింగారెడ్డి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో సీపిఐ సీనియర్ నాయకులు గంగిళ్ళ లింగారెడ్డి యాది సభ జరిగింది. ఈ సభలో జ్యోతితో పాలు బికేఎంయు జాతీయ నాయకులు తాటిపాముల వెంకట్రాములు, మోతే లింగారెడ్డి, హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె భిక్షపతి, సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి పంచాలని కూలి పెంచాలని భూమి దక్కాలని ధరలు దించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పోరాటంలో 60సంవత్సరాలు క్రియాశీల పాత్ర పోషించి ఎంతోమందికి ఆదర్శప్రాయుడుగా గంగిళ్ళ లింగారెడ్డి నిలిచారన్నారు. పార్టీ నిర్మాణం కోసం అభివృద్ధి కొరకు సొంద భూమిని సైతం అమ్మి మచ్చలేని నాయకునిగా హసన్‌పర్తి మండలంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు అశోక్ స్టాలిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టపాక రవి, బిఎస్ఎన్ఎల్ నాయకులు కొత్తగట్టు శ్యామ్, ఎల్ఫిసి నాయకులు, కళాకారులు, ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి కృషితో బోర్లు మంజూరి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



గ్రామాల్లో నీటి ఎద్దడి నివారించుటకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎస్‌డీఎస్ నిధుల నుండి సంగెం మండలంలోని షాపూర్ 4లక్షలు, లోహిత 3లక్షలు పెద్ద తండా 3లక్షల వ్యయంతో గ్రామాల్లో గురువారం ఆయా గ్రామాల అధ్యక్షులు సత్యం, దొనికెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి గ్రామాల్లో బోర్లు వేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి అంజన్‌రావుతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేముడాల రాజు, జన్ను స్వామి, దిలీప్‌రావు, పరమేష్, రాజేశ్వర్, కుమార్, దేవదాసు, లోహిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రొట్ట కృష్ణ, పిన్నిటంటి సంపత్‌రావు, దొమ్మటి రవీందర్, యాదగిరి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇవ్వాలి

**-ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

ప్రభాతవార్త- బాలసముద్రం:



పంట పండించే ప్రతి రైతుకు ఎస్ఎల్బీసీ ఆదేశాల ప్రకారంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా పంట రుణాలు ఇవ్వాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యఓతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏడు నెలలు గడిచిన రైతంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగం విత్తనాలు ఎరువుల కోసం షాపుల వద్ద బారులు తీరుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మరో వైపు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. స్టేట్ లెవల్స్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) ఆదేశాలను తూచా తప్పకుడా అమలు చేస్తూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు పంట రునాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. కుంటి సాకులతో రెండు లక్షల రుణమాఫీని వాయిదా వేయకుండా తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ క్రమంలో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు పంట రుణాలు అందించాలని జూన్ 24న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టి జూన్ 25న కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించినట్లు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, జిల్లా సహాయ కార్యదర్శి గోనె రామచందర్, జిల్లా నాయకులు, సోమిడి రవి, జక్క అశోక్, సదానందం బాబు, ఐలోని సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

పర్వతగిరి, జూన్ 20, ప్రభాతవార్త

పిల్లల ఎదుగుదలకు ఆటంకంగా నిలిచే నులిపురుగులను నివారించి చిన్నారుల అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాల ఆవరణంలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం నిర్వహించి విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని ప్రశాంతి ఆధ్వర్యంలో ఆల్బెండోజోల్ మాత్రలు విద్యార్థులకు వేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి ఎంపిడివో శంకర్ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కడుపులో నట్టలు ఏర్పడకుండా నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు, వ్యవహరించగా పంచాయతీ సెక్రటరి రఘుపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కమిటీలో జిల్లాకు సముచిత స్థానం

ప్రభాతవార్త-బాలసముద్రం:



టియుడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర తృతీయ మహాసభ సమావేశం రెండు రోజులు జరిగాయి. ఈ మహాసభ సందర్భంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సమూచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ఉపాధ్యాక్షులుగా గాడిపెల్లి మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కాంకణాల సంతోష్, పెండ్యాల వేణుమాధవ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాడిపెల్లి మధు గౌడ్, కంకణాల సంతోష్, వేణుమాధవ్‌రావులు మాట్లాడుతూ తమ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికల కావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



సంగెం మండలం షాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తళ్లపల్లి యాకయ్య కుటుంబాన్ని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిడి అంజన్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దొరికెన శ్రీనివాస్, రెముడాల రాజు, జన్ను స్వామి, దిలీప్‌రావు, పరమేష్, రాజేశ్వరరావు, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### గోదావరి కరకట్ట నిర్మాణ పనులపై ఫోకస్

### ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ

### మిషన్ భగీరథ మొబైల్ సర్వే ఆకస్మిక తనిఖీ





**ములుగుక్రైం, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ జిల్లాలోని పలు అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో లోతట్టు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలుపై అధికారులతో చర్చించారు. మంగపేట మండలంలో గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని, నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని గోదావరి నది కరకట్టను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కరకట్ట నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్లక్ష్యానికి తావు లేకుండా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రూ.64 కోట్ల నిధులతో 2.5 కిలోమీటర్ల పొడవు మేర కరకట్టను నిర్మించనున్నట్లు తెలిపారు. కరకట్ట నిర్మాణం పూర్తి అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న పరిసర గ్రామాలు గోదావరి వరద ముంపు బారిన పడకుండా సురక్షితంగా ఉంటాయని, కరకట్ట నిర్మానంలో ఉపయోగించే ముడి సరకు నాణ్యత ప్రమాణాలను సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. కరకట్ట నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### వచ్చే మూడు నెలలు అధికారుల అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

వెంకటాపురం(నూగురు) మండలంలోని కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండే ప్రాంతాలు ముందస్తుగా గుర్తించి వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంకల వాగు, బండ్ల వరద ప్రవాహ ఉధృతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాలెం వాగు నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను స్థానిక మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నదిలో వరద ఉధృతి సమయంలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.

### మిషన్ భగీరథ మొబైల్ సర్వేపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

వెంకటాపురం(నూగురు) మండల కేంద్రంలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. గ్రామలాలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### కలెక్టర్ చొరవతో రోడ్డుపై పడిన చెట్టు తొలగింపు

మంగపేట, వెంకటాపురం(నూగురు) మండలాల్లో పర్యటన ముగించుకుని జిల్లా కేంద్రానికి తరలివస్తున్న కలెక్టర్‌కి తాడ్వాయి పరిధిలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం రోడ్డుపై పడిపోయి ప్రయాణికులతో పదుల సంఖ్యలో వాహనాలు రోడ్డుకు ఇరుపక్కల నిలిచిపోయిన దృశ్యం కంటపడింది. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఫైర్ సిబ్బందికి, స్థానిక పోలీస్ అదికారులను అప్రమత్తం చేసి రోడ్డుపై ఉన్న భారీ వృందం తొలగింపుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ సంఘటన స్థలంలో ప్రత్యక్షంగా ఉండి రోడ్డు క్లియరెన్స్ చూపిన చొరవతో ప్రయాణికులు కలెక్టర్‌ను ప్రశంసలతో ముంచేత్తారు.





# ములుగు వార్త

## నులి పురుగులను నిర్మూలిద్దాం.. పిల్లల ఆర్యోగాన్ని కాపాడుదాం..

### డాక్టర్ వజ్జ అనూష



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

నులి పురుగుల నివారణకు అందరూ సహకరించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యురాలు వజ్జ అనుష తెలిపారు. నులిపురుగుల నివరణలో భాగంగా గురువారం వైద్యురాలు మండల కేంద్రంలోని తీగల వాయి ఒకి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులను పరీక్షించి అందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. చిన్నారులు మట్టి తినడం వల్ల నులిపురుగులు తయారవుతాయన్నారు. వీటి వల్ల రక్తహీనత ఏర్పడడం, కాళ్లు చేతులు సన్నబడడం, పొట్ట ఉబ్బడం ఇలా సమస్యలు ఏర్పడతాయని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి నులిపురుగుల మాత్రలను విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇరుస వడ్ల సరోజ, ఆశా కార్యకర్త వినోద, ఆయ రోజా, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్వాలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### రమ్య కుటుంబానికి సహాయం



**మంగపేట జూన్20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కందల రమ్య కుటుంబానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపాయలు 15వేలు, 50కేజీల బియ్యాన్ని గురువారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహాకారంతో అందించడం జరిగిందని తెలిపారు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కందాల రాణి(15), రమ్య(14), వీరి తల్లిదండ్రులు గతంలో మృతి చెందారు చిన్నమ్మాయి రమ్య కొన్ని రోజుల క్రితం పాము కాటుతో చనపోవడం జరిగింది రమ్య మృతి చెందిన విషయం తెలుసుకుని దశధిన కర్మలకు హాజరైన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, దాతలు శివారెడ్డి రూపాయలు 10వేలు, తోగిటి దామోదర్ 5వేలు, మంగపేట మాజీ ఎస్ఐ రవికుమార్ 50కేజీల బియ్యం వారి కుటుంబానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ఉపాధ్యక్షులు కస్ప ముకుంధం, మహిళా కమిటీ సభ్యులు సుమలత, గౌరవ సలహాదారులు సయ్యద్‌బాబా, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు రోహిత్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల స్థూపం పున నిర్మిస్తాం

### ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు

**మంగపేట జూన్20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని గంపోనిగూడెం క్రాస్‌లో గతంలో తెలంగాణా అమర వీరుల స్థూపం నిర్మించారు. అది కూలి పోవడంతో దాని స్థలంలో ఎన్‌టీఆర్ విగ్రహం పెట్టాలని చూస్తున్నారని ఇది సరైంది కాదని మేము చెప్పడం జరిగిందని ములుగు జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు గురువారం అన్నారు. గంపోనిగూడెంలో ఉన్న అమర వీరుల స్థూపాన్ని గతంలో ఒక లారీ ఢీ కొట్టడంతో స్థూపం కూలి పోయింది. ఇన్ని రోజులు ఖాలీగా ఉండటంతో మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆస్థలంలో ఎన్‌టీఆర్ అభిమానులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తుండటంతో ఆవిషయం తెలుసుకున్న లక్ష్మణ్‌బాబు గురువారం ఆస్థలాన్ని పరిశీలించారు. ఈసందర్దంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ అభిమానులతో ఈవిషయాన్ని చర్చించి వారు కూడా తెలంగాణా అమర వీరుల స్థూపం కోసం సహకరిస్తామన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల స్థూపం పునర్మించడంలో ఆలస్యం అయ్యిందని ఎప్పటికైనా అమర వీరుల స్థూపం నిర్మిస్తామన్నారు. ఎన్‌టీఆర్ విగ్రహం ఏర్పాటుకు అన్ని విధాలుగా సహకరిస్తామని అయితే ఆమహానీయుని విగ్రహాన్ని మరో చోట ఏర్పాటు చేయాలని మావంతుగా సహాయం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి క్రిష్ణ, కుర్బాన్ అలీ, కర్రి శ్యాంబాబు, గుండేటి రాజూయాదవ్, కాడబోయిన నరేందర్, శిద్ధంశెట్టి లక్ష్మణ్‌రావు, నూతలకంటి ముకుంధం, చిట్టిమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, ములికంటి శంకర్, వాసుదేవ మూర్తి, చల్లగురుగుల తిరుపతి, నూనెలింగయ్య, తుక్కాని శ్రీను,గోస్కుల లక్ష్మి,కాటూరి సుగుణ పాల్గొన్నారు.






## దశధిన కర్మకు హాజరైన ధనసరి సూర్య

**మంగపేట జూన్20, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన చదలవాడ రమణ ఇటీవలె మృతి చెందారు. మేడారం వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాధంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని యువజన నాయకుడు, మంత్రి కుమారుడు ధనసరి సూర్య గురువారం దశధిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆకుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన చదలవాడ అనీల్, రాధాక్రిష్ణ కుమారుడు అదే ప్రమాధంలో గాయ పడగా వారి ఇంటికి వెళ్ళి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ కోడెం బాలక్రిష్ణ, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంగతి సాంబశివరావు, గ్రామ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణ్, మండల సీనియర్ నాయకులు పయ్యావుల బాబూరావు, గంగెర్ల శ్రీను, బొనుగు వెంకటేశ్వర్‌రావు, వీర్ల సత్యనారాయణ, కర్రి వేణు, కొమురం బాలన్న, నర్సింహారావు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న ఫోన్‌ల రికవరీ

## బాధితులకు అప్పగించిన పోలీసులు

**ఏటూర్‌నాగారం,జూన్ 20, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మరియు కన్నాయిగూడెం మండలానికి చెందిన ఇరువురు వ్యక్తులు తమ సెల్ ఫోన్‌లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి సెల్ ఫోన్‌లను పోలీసులు రికవరీ చేసి గురువారం బాధితులకు అప్పటించినట్లు సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపారు. వివరాలలోకి వెళితే ... ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన ఎల్. రాము తండ్రి రాంబాబు, మరియు కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన నాగేష్ తండ్రి బాబు వీరు ఇరువురు గత కొద్ది రోజుల క్రితం సెల్‌ఫోన్‌లు పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అట్టి సెల్ ఫోన్‌లను రికవరీ చేసి బాదితులకు ఇవ్వడం జరిగిందని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఎవరైనా తమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా సెల్ ఫోన్ ఐఎంఐ నెంబర్‌తో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తాజుద్దీన్, సీఈఐఆర్ పోర్టల్ కానిస్టేబుల్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.



# రసాభాసగా బల్దియా కౌన్సిల్ సమావేశం

మేయర్ పోడియం వద్ద బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన

ప్రాథమిక కార్పొరేటర్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్

మేయర్ వద్ద ఉన్న బడ్జెట్ పేపర్ చింపేసిన ప్రతిపక్ష కార్పొరేటర్లు

పార్టీ మారిన మేయర్, పదవికి అనర్హురాలని బిఆర్ఎస్ కార్పొరేటర్లు

నల్లబ్యాడ్జీలతో బిజెపి కార్పొరేటర్లు హాజరు

బల్దియా వద్ద పోలీసు భారీ బందోబస్తు



**పోచమ్మ మైదాన్, జూన్ 20, ప్రభాతవార్త**
వరంగల్ మహానగర పాలక సంస్థ పాలక మండలి ప్రత్యేక సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో బడ్జెట్ సర్వసభ్య సమావేశం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బడ్జెట్‌ను కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు, మెజార్టీ సభ్యుల మధ్య ఆమోదించారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ కార్పొరేటర్లు గత కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి మేయర్‌గా ఎన్నికైన గుండు సుధారాణి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఆమె మేయర్ పదవికి అనర్హురాలని ఆమె వెంటనే పదవి నుండి వైదలగాలని, ముఖ్యంగా రాజముద్ర నుంచి కాకతీయ కళాతోరణం తొలగించే ప్రయత్నం చేస్తున్నారనే వదంతుల మధ్య వారు ఆందోళన చేశారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు మాత్రం ప్రాథమిక కార్పొరేటర్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బల్దియా పరిధిలోని డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను ముందుగా పరిష్కరించాకే బడ్జెట్ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నగరంలోని ఆయా డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను గాలికి వదిలేసి ముందుగా బడ్జెట్ సమావేశం నిర్వహించడం ఏంటని ప్లకార్డులతో మేయర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. బడ్జెట్ కాగితాలను చింపేసి నిరసన తెలిపారు. ఈ ఆందోళనల మధ్య మెజార్టీ సభ్యులతో మేయర్ గుండు సుధారాణి బడ్జెట్‌ను ఆమోదించి కౌన్సిల్ హాల్ నుంచి ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లిపోయారు. కౌన్సిల్ సమావేశంలో మొత్తం 48 మంది కార్పొరేటర్లు హాజరు కాగా మెజార్టీ సభ్యులతో కలిసి కార్పొరేషన్ బడ్జెట్‌ను ఆమోదించడం పట్ల ప్రతిపక్ష నేతలు, కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.





ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన పీవో



**ఏటూర్‌నాగారం,జూన్ 20, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీవో మండల కేంద్రంలోని ఆకులవారి ఘన్‌పూర్ ఆశ్రమ పాఠశాల మరియు ఏయుపిఎస్ ఎటూర్‌నాగారం, ఎహెచ్ఎస్ చిన్నబోయినపల్లి, ఎయుపిఎస్ మల్యాల గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని నూతన అడ్మిషన్‌లను పరిశీలించారు. అనంతరం పాటశాల ఆవరణలోని పరిశరాల పరిశుభ్రతను, శానిటేషన్‌ల తీరును పరిశీలించారు. అనంతరం పీవో పాఠశాలలోని సమస్యలపై ఉపాధ్యాయులతో చర్చించారు. అలాగే నూతన అడ్మిషన్‌లను మెరుగుపరచాలని, పాఠశాలల పరిశరాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో టివి. దామోదర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐకి సన్మానం

## హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంగపేట జూన్20, ప్రభాతవార్త**
మంగపేట మండలానికి నూతన ఎస్ఐగా వచ్చిన టీవీఆర్ సూరిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంగపేట పోలీస్ స్టేషన్‌కు నూతన బాధ్యతలు తీసుకున్న ఎస్ఐని కాంగ్రేస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూలబొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం, దీకొండ కాంతారావు, కాటబోయిన నర్సింహారావు, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గాదె శ్రావణ్, ఎంపెల్లి సమ్మయ్య, ముత్తినేని ఆదినారాయణ, టీవీ హిదయతుల్లా, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రంగారి సురేష్, చందర్లపాటి శ్రీనివాస్, తాతినేని హరిక్రిష్ణ, బాసరిగాని హరిక్రిష్ణ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు 23ఎకరాల స్థలం కేటాయిస్తాం

## వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తా

## జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

## టీయూడబ్ల్యూయుజే (టీజేఎఫ్) నేతలకు హామీ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
ఖమ్మంలోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం 23ఎకరాల స్థలాన్ని కేటాయించి వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ తెలిపారు. ఖమ్మంలోని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం కలెక్టర్‌ను అభినందించేందుకు వెళ్లిన టీయూడబ్ల్యూయుజే (టిజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్‌ఖాన్ హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఎట్టి పరిస్థితుల్లో ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. జీవో నెంబర్ 147 ప్రకారం ప్రభుత్వం 23ఎకరాల 2కుంటల భూమిని కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. అందులో 8ఎకరాల భూమి అత్యధిక మార్కెట్ విలువ కలిగి ఉన్నందున ప్రత్యామ్నయ భూమిని పరిశీలిస్తున్నామన్నారు. ఆర్డీవో, తహాశీల్దార్‌లు, సర్వేయర్‌లతో చర్చిస్తున్నట్లు తెలిపారు. అదే ప్రాంతంలో మరో రెండు సర్వే నెంబర్‌లోని భూమికి మార్కెట్ వ్యాల్యూ తక్కువగా ఉన్న 8ఎకరాల భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. 23ఎకరాల భూమిని ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. నూతన కలెక్టర్‌గా మొదటి ప్రాధాన్యత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. మరో 20రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం భూముల మార్కెట్ విలువను పెంచే అవకాశం ఉన్నందున ఈ సమస్యను వేగవంతంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీయూడబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జి.ప్రశాంత్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినికాంత్, ఉపాధ్యక్షులు దుంపల భాస్కర్, మందుల ఉపేందర్, ఆడేపు ఉపేందర్, టెంజు టౌన్ అధ్యక్షులు ఎలమందల జగదీష్, ఉపాధ్యక్షులు నరాని సాయి, సాయి కార్తీక్, గువ్వల రాజు, గణేష్, వీడియో జర్నలిస్టు సంఘం నాయకులు సాక్షి సతీష్, భూక్య గణేష్, కల్లూరి గణేష్, లంక సునీల్, దేవేందర్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ నేతలు తోట గణేష్, వెంపటి నాయుడు, మోదుగు శ్రీదర్, ఫోటోగ్రాఫర్స్ సాక్షి రాజు, వల్లభనేని రవి తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల వివరాలను ఆన్‌లైన్ చేయాలి

**కొత్తగూడెం సింగరేణి, జూన్20 – ప్రభాతవార్త:**
సింగరేణి వసతి గృహాల (క్వా ర్టర్స్)కు సం బందించిన అన్ని వివరాలను ఆ న్‌లైన్‌లో న మోదు చే యాలని ఏజీఎం పర్స నల్, వెల్ఫేర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం సివిల్ వర్క్‌షాపు, ఎస్టేట్స్ డిపార్టుమెంట్ల అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజీఎం మాట్లాడుతు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల వసతిగృహాలు, వాటి స్థితిగతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే క్వార్టర్ల మరమ్మతులు, ఖాళీగా ఉన్న వసతిగృహా నిర్వహణ మెరుగుపడుతుం దన్నారు. గృహాలను ఖాళీ చేసేవారికి హెచ్ఆర్ఏ (అద్దెభత్యం) చెల్లింపులు సులభమవుతాయ న్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పీఎం(ఈఆర్‌పీ) హరప్రసాద్, డీజీఎం(ఎస్టేట్స్) వెంకటాచారి, ఎస్టేట్స్ మేనేజర్ హీర్యా, డీవైపీఎంలు అనిల్, కే.ప్రవీణ్, శివకుమార్, కిరణ్‌కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# ప్రైవేటులో పుస్తకాల దందా

పరకాల-ప్రభాతవార్త:

ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూళ్లలో పుస్తక సామగ్రి దుకాణాలు తెరిచారు. పాఠశాలలు 12వ తేదీ నుండి ప్రారంభ మయ్యాయి.దీంతో ప్రయివేటులో పుస్తకాల దందా జోరుగా సాగుతుంది. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాల,పెన్నుల నుంచి షూ, టై, బెల్టుల వరకు అమ్మకాలు మొదలు పెట్టారు.జిల్లా విద్యాధికారులు పాఠశాలల్లో పుస్తకాల దందా పెట్టరాదని స్పష్టంగా చెబుతున్న పాఠశాలపై స్థానిక విద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా దుకాణాలు తెరిచి దందా యథేచ్ఛగా నడిపిస్తున్నారు. పట్టణంలోని పాఠశాలల యాజమాన్యం అడ్మిషన్ తీసు కున్న రోజే అన్ని తమ దగ్గరే కొనాలని షరతులు విధిస్తున్నారు. వాస్తవానికి ఎలాంటి విద్య సామగ్రి పాఠశాలల్లో విక్రయించరాదని నిబంధన ఉంది.అయితే పాఠశాల పక్కన లేక ఏదో ఓ కాలనీల్లో ఇళ్ళు ఏర్పాటు చేసుకుని తమ దందా కొనసాగిస్తున్నారు.బయట మార్కెట్లో కొనుగోలు చేస్తే పనికి రావని ఫలానా దగ్గర కొనుగోలు చేయాలని తలిదండ్రులను అక్కడికి యాజ మాన్యాలే పంపిస్తున్నాయి.విద్యార్థులు తల్లి దండ్రుల నుండి అందిన కాడికి దోచుకుంటున్నాయి. ఒక్కో విద్యార్థి నుంచి రూ.5 వేల నుండి రూ.10వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.


**అనుమతులు లేకుండా విక్రయాలు...**

పట్టణంలోని అన్ని ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల దందా ఇష్టారీతిన కొన సాగుతుంది. పుస్తకాలు అమ్మవద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయిన తమను అడ్డుకునేదెవరని ఇష్టారాజ్యంగా పుస్తకాల విక్రయాలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ అనుమతులు, ధ్రువీ కరణ పత్రాలు లేకుండానే పుస్తకాలు విక్రయించడం గమనార్హం.పుస్తకాలు, నోటు బుక్కులు, డైరీ వివిధ కంపెనీల పబ్లికేషన్‌లు తమ పాఠశాల పేరుతో ముద్రించిన వాటిని విద్యార్థులకు విక్రయిస్తున్నారు.అంతేకాకుండా పాఠశాలల్లో ఇచ్చే పుస్తకాలను,నోటు బుక్కులను మాత్రమే తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్నారు.ఒక పుస్తకాలే కాదు స్కూల్ యూనిఫామ్స్ సైతం అక్కడే అమ్మకాలు జరుపుతున్నారు.పాఠశాల దోపీడీపై ఒకవేళ ఫిర్యాదు చేస్తే ఎక్కడ మా పిల్లలకు ఇబ్బందులు కల్గిస్తారోనని తల్లిదండ్రులు బయటకు చెప్పలేక పోతున్నారు. పుస్తకాలపై ఎంఆర్‌పి ధరలకే అమ్మకాలు జరుపుతున్నారు.దీంతో కేవలం పుస్తకాలకే రూ.6వేల నుంచి రూ.10వేల వరకు ఖర్చు అవుతుంది.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలల్లో పుస్తకాల దందా అరికట్టాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# శిథిలావస్థలో ఉన్న మానుకోట వ్యవసాయ మార్కెట్

మొదటి పేజి తరువాయి

ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దూరదృష్టితో నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మించారు. అయితే టిడిపి హాయంలో మార్కెట్ నిబందనలకు విరుద్ధంగా మార్కెట్ మీదిగుండా ఫ్లైవోవర్ బ్రిడ్జిని నాటి ఎమ్మెల్యే అండదండలతో సదరు కాంట్రాక్టర్ నిర్మించారు. ఫ్లైవోవర్ కార్యాలయానికి అతి సమీపంలో ఉండడంతో దానిపై భారీ వాహనాలు, గ్రానైట్ లారీలు, ఇసుక లారీలు, ఎర్రమట్టి లారీలు వెళ్తున్న సమయంలో వాటి బరువుకు ప్రక్కనే మార్కెట్ భవనం అదిరిపడి బీటలు వారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలోకి ఉండి, పార్టీకి



చెందినవారే మార్కెట్ చైర్మన్‌గా ఉండి భవనానికి పైభాగంలో పెచ్చులు ఊడిపడుతున్నా కనీసం చిన్నచిన్న మరామత్తులు కూడా చేపట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ చేతులు దులుపుకున్నారు. కనీసం పది సంవత్సరాల్లో ఒక్కసారి కూడా భవనానికి కలర్లు వేసిన పాపాన కూడా పోలేదు. అంతేగాకుండా కార్యాలయ సిబ్బంది కార్యాలయంలో కూర్చొని పనిచేయాలంటే దినదిన గండంగా ఉంటుందని ఎప్పుడు ఏ గది కూలుతుందో తెలయని అయోమయ పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు. కూర్చొని పనిచేస్తుంటే పై నుండి పెచ్చులు పడి కంప్యూటర్‌లు పాడైపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని మాపై కూడా సిమెంట్ బెచ్చలు పడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. దీనిపై గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోకుండా కాలయాపన




చేశారన్నారు.

-రైతు గునిగంటి వెంకన్న: మేము మార్కెట్‌కు సరుకు తీసుకొచ్చినప్పుడు విశ్రాంతి తీసుకోవాలన్నా, మధ్యా హ్నం భోజనం చేయాలన్నా కార్యాలయంలోని గదికి వెళ్లాలంటే భవన రూపురేఖలు చూస్తుంటే ఎప్పుడు మాపై పడుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. మా రైతులు సరుకు విక్రయిస్తే వాటిపై వచ్చే పన్నుల ద్వారా ప్రభుత్వానికి కోట్ల ఆదాయం వస్తున్నా రైతులను చిన్నచూపు చూడడం ఎంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్నుముక అని ప్రభుత్వాలు చెప్పడమే గాని ఆచరణలో మాత్రం చేసి చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు మారామత్తులు చేసిఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడేదే కాదని



అంటున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా మార్కెట్ పూర్వ వైభవం చూడాలంటే నూతన భవన నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

## -చెల్పూర్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం, జూన్ 20, ప్రభాతవార్త

నులి పురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా 0-19 సంవత్సరాల వయస్సు వారికి ఆల్బెండ జోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గణపురం మండలం చెల్పూర్ మండల పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు గల సుమారు 65 వేల మంది పిల్లలకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నులిపురుగుల బారిన పడిన పిల్లలు రక్తహీనత, పోషకా హార లోపం, ఆకలి లేక పోవడం, బల హీనత. కడుపునొప్పి, వికారం, వాంతులు, అతిసారం, బరువు తగ్గడం లాంటి వివిధ రకాల సమస్యలతో బాధపడుతుంటారని, తల్లి దండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని తెలిపారు. నులిపురుగుల నివారణ వల్ల రక్తహీనత తగ్గి పోషణ మెరుగైన మానసిక, శారీరక అభివృద్ధి, చురుకుదనం వస్తుందని, తద్వారా బిడ్డలకు ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్ అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ కింద ఆశ వర్కర్లు, ఏ.ఎస్.ఏం లు అందుబాటులో ఉంచామని పిల్లలు భోజనం తిన్న అనంతరం ట్యాబ్లెట్లు వేయించాలని, ట్యాబెట్లు వేయించిన తదుపరి పిల్లలను పర్యవేక్షణ చేయాలని కలెక్టరు తెలిపారు. ఈ



# మితిమీరిన వేగంతో యువత ప్రయాణం

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత కాలంలో రోడ్లపైకి వాహనాలను తీసుకొని మైనర్‌లు,యువత విచ్చలవిడిగా మితిమీరిన వేగంతో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా రోడ్లపై వాహనాలను నడుపుతున్నారు.రోడ్లపై యువకులు చేసే విన్యాసాలతో ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.తాజాగా పరకాల పట్టణంలో ఓ యువకుడు తనతో పాటు మరో ముగ్గురిని ఎక్కించుకొని మితిమీరిన వేగంతో ప్రయాణాలు చేస్తున్నారు.ఒకవైపు సెల్ ఫోన్‌లను వాడుతూనే మరోవైపు వేగంగా రోడ్ల మీద ఇష్టానుసారంగా వాహనాలను నడిపిస్తున్నారు.ఇక వాహనాంపై అమ్మాయి ఎక్కిందంటే చాలు వారి విన్యాసాలకు హద్దు అదుపు ఉండదు.ఇతర వాహానాలకు ఇబ్బందులు కలిగించేలా నడిపిస్తూ ఉంటారు.ఈ మధ్యకాలంలో ప్రధాన రహదారపై యువకులు రెచ్చిపోయి వాహనాలను నడిపిస్తున్నారు.కొందరికి అయితే డ్రైవింగ్ లైసెన్సులు లేకున్న వాహనాలను తీసుకొని రోడ్లు ఎక్కుతున్నారు.మరికొందరు మైనర్‌లు అయితే రాంగ్ రూట్లలో ప్రయాణిస్తూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఇలాంటి వారిపై స్థానిక పోలీసులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.యువకుల తల్లి దండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి తగిన జాగ్రత్తలు చేప్పాలి.

# శ్రీపతిపల్లి పేద రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

చిల్పూర్, జూన్ 20 ప్రభాతవార్త :




శ్రీపతిపల్లి పేద రైతులు వారి భూసమస్యలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్యను మర్యాదపూర్వకంగా గురువారం కలిసి వివరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఫోర్జరీ సంతకాలు చేసి అక్రమ పట్టాలు చేయించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, పేదరైతులకు న్యాయంచేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యేశ్రీహరి, ఎంపీ కావ్య రైతులతో మాట్లాడి త్వరలోనే మీ భూమి మీకు ఇప్పించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు మాలోతురాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పోలబోయిన నరేష్, రంగురమేష్, నీల కరుణాకర్, మోతె మహేశ్, మోతె ఉపేందర్, పల్లపు కనకయ్య, పిట్టల రాజ్‌కుమార్, పిట్టల వెంకన్న, మాలోతు జంపరాజు, తుపాకుల శంకర్, సురష్, రవి, గ్రామప్రజలు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుకు ప్రభుత్వ పాఠశాలలు

## -డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జూన్20,ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో నాణ్యమైన భోజనం, ఆంగ్లమాధ్యమంలో విద్య, ఏకరూప దుస్తుల పంపిణీ, నోట్‌బుక్స్ పంపిణీ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని టిజిఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్ బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ సునిత ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 19ఏళ్ల లోపు పిల్లల్లో నులిపురుగులు తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. వీటి ప్రభావం వలన చిన్నారుల్లో పెరుగుదల నిలిచి, ఆకలి మందగించి రోగాల బారిన పడుతారన్నారు. అపరిశుభ్రత వలన పిల్లలకు నులిపురుగులు సంక్రమించే అవకాశాలు ఉంటాయన్నారు. మనం ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, పిహెచ్‌సి వైద్యాధికారి రవి, ఎంపిడివో రేవతి, తహాశీల్దారు సైదులు, సిడిపివో శిరీష, కళాశాల అద్యాపక బృందం పాల్గొన్నారు.



# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణలో చట్టం తీసుకరావాలి

### -జనగామ ఏబీవీపీ శాఖ

*జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :*

ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా వారికి నచ్చిన ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పిండి వసూలు చేస్తున్నారని జనగామ ఏబీవీపీ శాఖ నాయకులు ఆరోపించారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలలో విచ్చలవిడిగా దోపిడికి ఎగబడి వారికి నచ్చిన ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పిండి వసూలు చేస్తున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతున్నా విద్యార్థులు గత సంవత్సరాల నుంచి పాఠశాలల్లో మెరుగైన వసతులు, సరైన తరగతి గదులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకోవాలని ఎంతో ఆశతో ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో పోటీపడాలని ఎంతో ఆత్రుత ఉన్నా సరైన వసతులు లేక బోధన సిబ్బంది లేక విద్యార్థుల ఆశలు నిరాశలైపోతున్నాయన్నారు. ప్రభుత్వం మారితే విద్యార్థుల జీవితాలు బాగుపడుతాయనుకుంటే కనీసం



విద్యార్థులకు ఉన్నటువంటి సమసనయలపై ఒక్కసారికూడా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాలలు సరైన వసతులు లేక విద్యా ర్థులు రాకపోవడంతో మూసివేయబడ్డాయని, వెంటనే నూతన ప్రభుత్వం పేద విద్యార్థుల చదువుతున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన వసతి, బోధనసిబ్బందిని కల్పించా లన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దేవులపల్లి నితీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఎఫ్‌పిసిలో తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగానికి ధరఖాస్తుల ఆహ్వానం

*కురవి,జూన్19,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని వీరభద్ర మహిళా రైతుల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ యఫ్‌పిసిలో ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పనిచేయుటకు తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగ నియామకానికి అర్హులైన వారు ధరఖాస్తు చేసు కోవాలని ఎఫ్‌పిసి చైర్మన్ పద్మ, ఎపియం సత్యనారాయణలు గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు గుర్తింపు పొందిన సంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్ మెంట్, అగ్రికల్చర్ డిప్లొమా, కంప్యూటర్‌పై అవగాహన కలిగి 35సం॥ లోపు మాత్రమే అర్హులన్నారు. మండల మహిళా సమాఖ్య కార్యా లయంలో ఈ నెల 25 సాయంత్రం 5గంటల లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

### సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన

*భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త*

సీపీఐ భూపాలపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని కోమురయ్య భవన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్‌టిఏ నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వలన విద్యార్థుల భవిష్యత్‌తో వారి జీవితాలతో చెలగాటమాడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రాలను లీక్ చేయటం వలన ఎన్నడూ లేని విధంగా 67 మందికి టాప్ ర్యాంకులు వచ్చాయని అన్నారు. కేవలం హర్యానాలో ఒకే సెంటర్‌లో రాసిన ఎనిమిది మందికి టాప్ ర్యాంకు రావటం దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. ఎన్‌టిఏ నిర్లక్ష్యం మూలంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ నాశనం అయిందని, తక్షణమే ఇందుకు కారణమైన నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీ విషయంలో జుడిషియల్ విచారణ జరిపించాలని, వైద్య విద్య ప్రవేశ పరీక్షను ఆయా రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. ఈ




విషయంలో దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుండగా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవటం లేదన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాట కార్యక్రమలు చేపడతామని సోతుకు ప్రవీణ్ హెచ్చరించారు. నరేంద్రమోడి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవటంతో తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, గోనెల తిరుపతి, లోకి రమేష్, ఎండి యాకుబ్ పాష, అయిలి శరత్, గోలి లావణ్య, నాగచందన, వాసం రజిత, పల్లెల రజిత, మౌనిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆది నుండి అన్నదాతకు కష్టాలు

### -మొలకెత్తని విత్తనాలు, డ్రిప్పులతో నీళ్లు

### -వర్షాల కోసం రైతన్నల ఎదురుచూపు..

*చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త*



వర్షాకాల ప్రారంభమైనప్పటి నుండి ఒకటి రెండు రోజులు మినహా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పాడ్డాయి. దుక్కులు చదును తీసుకున్న రైతన్నలు పత్తి విత్తనాలు నాటి వర్షాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఆదివారం భారీ వర్షం వస్తుందని భావించిన అన్నదాతల ఆశలు అడి ఆశలయ్యాలు. జూన్ 12 మినహా మండలంలో వర్షాలు కురిసిన దాఖలాలు లేవు అతి స్వల్ప వర్షాలకు అన్నదాతలు అందరూ పత్తి విత్తనాలు నాటి తీవ్ర ఇబ్బందులను చవిచూస్తూన్నారు. మొలకెత్తి విత్తనాల కోసం ఎదురుచూస్తూ డ్రిప్పుల సహాయంతో నీళ్లు అందించి మొక్కలకు ప్రాణం పోస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు తగు సూచనలు చేయాల్సి ఉండగా రైతులకు తగు సూచనలు చేయాల్సి ఉండగా అది సాధ్యం కావడం లేదు. వరునుడు కరుణిస్తే తమ పంటలు మిగులుతాయని, లేదంటే ఒక్కొక్క రైతు రూ 10 వేల నుండి 20 వేల వరకు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నులిపురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త*

జిల్లాలోని చిన్నారుల్లో నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతి బాయి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో డివార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏడాది నుండి 19ఏళ్ల వయసు లోపు ఉన్న పిల్లలందరికి ఈ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవి పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయని జిల్లాలో 1,74,240మంది పిల్లలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రోజు వేసుకోని పిల్లలకు ఈ నెల 27న ఈ మాత్రలు అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలందరు ఏడాదికి రెండు సార్లు ఈ ఆల్బెండరోజల్ మాత్రలను వేస్తున్నామన్నారు. రెండేళ్ల వయసు గల పిల్లలకు 200ఎం.జి సగం మాత్ర నీటిలో కలిపి త్రాగించాలన్నారు. మూడేళ్ల నుండి 19ఏళ్ల వయసున్న పిల్లలకు 400ఎం.జి మాత్ర నమిలి మింగాలని సూచించారు. ఈ మాత్రలను వైద్యఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ,




విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టళ్లలో, కళాశాలలో, అంగన్వాడి సెంటర్‌లలో, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో, సబ్‌సెంటర్లలో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫిసర్ వరలక్ష్మి, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జునరావు, డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, కెవి రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫిసర్స్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్‌ఈవో రామకృష్ణ, ఎంఎల్‌హెచ్ దీపిక, స్కూల్ హెచ్.ఎం వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త అరుణ, రాజేందర్, రేణుక, పద్మ, ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గొత్తి కోయగూడెంలో పర్యటించిన జిల్లా పోలీస్ బాస్

మొదటి పేజి తరువాయి

అనారోగ్యంతో ఉన్నవారికి అవసరమగు మందులను అందజేసే విధంగా చర్యలు చేపడతామని గొత్తి కోయగూడెం ప్రజలకు భరోసా ఇచ్చారు. విద్యుత్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్న వారికి సోలార్ లైట్స్, ఇతర కనీస అవసరాలు సమకూర్చే విధంగా సిఐ, ఎస్ఐలకు తెలియజేస్తానని వారికి చెప్పారు.

**- అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దు -**

స్వార్ధ ప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు గుత్తి కోయగూడెం అమాయక ప్రజలకు మాయామాటలు చెప్పి బలి చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వోద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాల్సిందిగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఐపిఎస్ వారిని కోరారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలకు చాక్లెట్, బిస్కెట్స్ పంచి పెట్టారు. టీవీలు ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో పిల్లలను చదు వుకునే అవకాశంపై పరిశీలి స్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎస్పీ ములుగు రవీందర్, ఎస్సై పస్రా కమలాకర్, ఆర్ఎస్ఐ రాకేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 5వ తేదీన విడుదలైన నీట్ పరీక్షలలో అవకతవకలు జరిగాయని, పేపర్ లీకేజీతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని డిమాండ్‌చేస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో అతిప్రాముఖ్యమైన నీట్ పరీక్షపైన కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూడడమంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్‌టీఏ సంస్థను తక్షణమే రద్దుచేయాలని, ఆ




బాధ్యతను కేంద్రప్రభుత్వం తీసుకుని మళ్లీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పొత్కనూరి ఉపేందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బోడ నరేందర్, భూక్యచందునాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డదిగే సందీప్, బి.ధర్మభిక్షం, నాయకులు పందిళ్ల కల్యాణి, పల్లెర్ల లలిత, కళ్యాణం లింగం, బాల్నె వెంకటమల్లయ్య, బూడిద అంజమ్మ, కొండ వరలక్ష్మీ, మల్లేశ్, రాజ్, యాకన్న, ఉపేందర్, సుమ, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్‌నాయకులు

*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*



ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్సీ ఎస్పీగా పనిచేస్తున్న రాజామహేంద్రనాయక్ ఇటీవల జనగామ నూతన డీసీపీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌నాయకులు మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నూతన డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు పోకల శివకుమార్, మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గొరిగెరవి, నామాల బుచ్చయ్య, లోనె శ్రవణ్, మినుముల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థికభరోసా

*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*



మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికిచెందిన మడికంటి మధుకు వైద్యానికి అయ్యే ఖర్చుల నిమిత్తం రూ.80వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతులమీదుగా మధుకు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని నిరుపేదలైన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యాధిగ్రస్తులకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు వైద్యచికిత్స కొరకు ఆర్థికసాయం అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా ఎంతోమంది నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని ఆయన అన్నారు. ఇందులో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, నీల ఆగయ్య, నామాల బుచ్చయ్య, హుస్సేన్, లోనె శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

*పాలకుర్తి, జూన్ 20 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఆరోగ్యవంతమైన పిల్లలకోసం నులిపురుగుల మందులు ఆల్బెండజోల్ టాబ్లెట్ మందు పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది వయసు నుంచి 19ఏళ్ల వయసులోపు పిల్లలందరూ ఈ మందును అందించాలన్నారు. ఇది పిల్లలకు ఎదుగుదలకు, మలబద్ధకం, కడుపునొప్పి, రాత్రి నిద్రలేకుండా ఉండేవారికి ఇది మంచిగా ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, పీహెచ్‌సీ వైద్యులు స్ఫూర్తిస్పందన, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన, సిహెచ్‌ఓ రమ, శ్రీనివాస్, స్రవంతి, ఎంపీటీసీలు కమ్మగాని పుష్పలత, నాగన్నగౌడ్, పురుషోత్తం, ఆశా వర్కర్లు సరిత, కె.సరిత తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యోదయ హైస్కూల్‌ను సీజ్ చేయాలి

*నెక్కొండ, జూన్ 20, ప్రభాతవార్త*



పాఠ్యపుస్తకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యోదయ హైస్కూల్‌ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. గురువారం నెక్కొండ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యోదయ హైస్కూల్ ముందు ధర్నా చేశారు. అనంతరం నెక్కొండ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నెక్కొండ మండలంలో ఉన్నటువంటి విద్యోదయ హైస్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చూస్తూ ఇదే కాకుండా పాఠ్యపుస్తకాల పేరుతో తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై కేసు పెడుతా అని బెదిరించడం సిగ్గుచేటు అని అన్నారు. నెక్కొండ మండలంలో అడ్డు అదుపు లేకుండా యూనిఫామ్ బుక్కుల పేర్లతో ఒక కార్పొరేట్ విద్య వ్యవస్థ డబ్బులు వసూలు జరుగుతుందని, ఇట్టి విషయానికి అధికారుల దృష్టికి తీసుకోవడంతో ఈ రోజు ఎంఈవో రత్నమాల పాఠ్యపుస్తకాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా ఫీజులు వసూలు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నెక్కొండ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష

*చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త*



మండలం లోని ఎంపిడివో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మండల అధికారులతో మండల స్పెషల్ అధికారి డాక్టర్ ఎం.బాలకృష్ణ సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మండల అధికారులకు తెలిపారు. పనులు పూర్తి అయిన పాఠశాలలో ఎంబిరికార్డులను పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదుల రిపేర్ కిచెన్ షెడ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు. అలాగే వర్క్ చేసిన వాటికి మాత్రమే బిల్లులు అందజేసి ఎంబి రికార్డ్స్‌ను త్వరగా పూర్తి చేసి అందజేయాలని తెలిపారు. పనులు పూర్తి అయిన పాఠశాలలను మండల స్క్రూటిని ఆఫీసర్ పనులను నాణ్యతను పూర్తిగా పరిశీలించడం జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బి.గోవిందరావు, మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ, ఈవోపీఆర్‌డి ఆఫీసర్ సూపొర్డెంట్ దయాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మనుపాటి పాపమ్మ, ఏఈఈ నరేష్, ఐసీడీఎస్ అధికారులు రాధ, మంజుల, ఏఈవోలు స్మిత, వినయ్, రఘుపతిరెడ్డి, ఎంఆర్‌సి సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పిలు సంపత్, బాలు, శిల్ప, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కడియం పరామర్శ

*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*



మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన గొరిగే భిక్షపతి మరణించగా గురువారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇదే గ్రామానికిచెందిన చెరుగు గౌరయ్య, కన్నా సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహాలకు వెళ్లి మరణించిన గౌరయ్య, సుధాకర్ చిత్రపటాలకు కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ఆయన వ్యక్తంచేశారు. రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన పేర్నె రేణుక ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె కుటుంబ సభ్యులైన ఎంపీటీసీ పేర్నె ఉషా రవి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మారజోడు రాంబాబు, గాదె మహేందర్‌రెడ్డి, మండలనాయకులు కోళ్లరవిగౌడ్, తోటకూరి రమేష్, మల్కాపురం లక్ష్మయ్య, ఏదునూరి గట్టేశం నామాల బుచ్చయ్య పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

*తరిగొప్పుల, జూన్ 20 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో గ్రామ వైద్యాధికారిణి రాగలత ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈసందర్భంగా డాక్టర్ రాగలత మాట్లాడుతూ నులిపు రుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని విద్యార్థులు అందరూ తప్పకుండా నులిపురుగుల మాత్రలు వేసుకోవాలని అన్నారు. పాఠశాల ఎస్ఓ రజిత, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.



# నులిపురుగులను నివారించి చిన్నారుల ఎదుగుదలకు సహకరించాలి

నర్సంపేట, జూన్ 20, (ప్రభాతవార్త)
చిన్నారుల ఎదుగుదలకు నిరోధకంగా మారే నులిపురుగులను నివారించి విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్య పురోగతికి ప్రతి తల్లిదండ్రులు కృషి చేయాలని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రం టీచర్ నల్లా భారతి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రంలో డీవార్మికంగ్ మాత్రలను 120మంది పిల్లలకు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్త రాజమణి, అంగన్వాడీ టీచర్లు గౌసియా, ఆయా సునీత, శ్రీరామోజు మురళి, తల్లులు అనిత, మౌనిక, సింధు, రమ్య, శ్రావణి, స్పందన, కనకలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....:అల్బెండజోల్ మాత్రలు వేసుకుంటే చిన్న పిల్లల ఎదుగుదల ఉంటుందని డాక్టర్ కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



చేశారు.మల్లంపల్లి హైస్కూల్, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల తిమ్మంపేట హైస్కూల్ ప్రాథమిక పాఠశాల మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఆదర్శవాణి పాఠశాలలో ఆల్‌బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ మాత్రలను వేసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. దనుర్వాతం రాదన్నారు. అనంతరం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ పద్మజ మాట్లాడుతూ ఎంతో మందికి అల్బెండజోల్ మాత్రలు వేశాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్, డా.పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, భద్రమ్మ, మహేష్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, ఉపాధ్యాయులు నిర్మళ, డాక్టర్ వనమాల, ఏఎన్ఎంలు సరస్వతి, ప్రేమలత, సురేష్, విజయలక్ష్మి, సుకుమార్, సోమరాణి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....:వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలనల అనారోగ్యాల భారిన పడకుండా కాపాడుకోవచ్చని ఎఎంఎం అండ్ ఎన్‌యుహెచ్ఎం ప్రాజెక్టు అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పిల్లలకు అల్బెండజోల్ గోళీలను వేయించిన సందర్భంగా మాట్లాడుతూ నులి పురుగుల వనల పిల్లలకు రక్తలేమి, ఆకలి లేకపోవటం, బరువు తగ్గడంతో పాటు ఎదుగుదల లోపిస్తుందని అన్నారు. పిల్లలకు ఈ గోళిలు మింగించడం వలన ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోవింద్, వైద్యాధికారి సరోజ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వీవోఏ మల్లయ్యకు కడసారి వీడ్కోలు

చెన్నారావుపేట, జూన్ 20, (ప్రభాతవార్త)
మండలంలోని ఎల్లయ్యగూడెంలో బాషబోయిన మల్లయ్య మరణానికి ఆశాజ్యోతి మండల సమైక్య సిబ్బంది సంతాపం తెలియజేస్తూ అతని అంతిమయాత్రలో పాల్గొని నివాళ్ళు అర్పించారు. ప్రాజెక్టు ప్రారంభం నుండి 15 సంవత్సరాలు మహిళా సంఘాలకు సేవలను తన గ్రామంలో అందించడం జరిగిందని దీనికి ముందు గ్రామ కారోబార్‌గా కూడా విధులు నిర్వహించారని, విధులలో ఎటువంటి ఆటంకం లేకుండా సీనియర్ వీవోఏగా, వయసులో పెద్దవాడిగా హుందాగా వ్యవహరించేవాడని, ఏపీఎం ఈశ్వర్ ఈ సందర్భంగా గుర్తు చేస్తూ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఏ రజిత, ఉమ, సీసీలు మహేందర్, యాకాంబ్రం, మంజుల, శ్రీలత, వీవోఏలు శ్యామ్, బొల్ల ఐలయ్య, మహేందర్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ కార్యాలయానికి భూమి పూజ

నర్సంపేట, జూన్ 20, (ప్రభాతవార్త)



నర్సంపేట మార్కండేయ కాలనీలోని కార్యాలయానికి కాలనీ గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం భూమి చేశారు.ఈ సందర్భంగా సర్వేశం మాట్లాడుతూ మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటీ నిధుల నుండి సొంత భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు.స్వతహాగా నిధులు సమకూర్చుకున్నట్లయితే సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు.కాలనీల అభివృద్ధి సమిష్టి కృషితోటే సాధ్యమని ఆయన అన్నారు.మార్కండేయ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నే సుభాష్, ఉపాధ్యక్షులు ఆడెపు కొమ్మాలు, కూచన రవీందర్, అడ్డగట్ల రవి, గొల్లపల్లి మల్లేశం, జడల శ్రీనివాస్, మాటేటి శ్రీధర్, పర్స శ్రీధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి దొంగల నిజస్వరూపాన్ని బట్టబయలు చేసి కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, జూన్ 20, (ప్రభాతవార్త)



నీట్ విద్యార్థుల భవిష్యత్తుపై బిజెపి దొంగల నిజస్వరూపాన్ని బట్టబయలు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. గురువారం నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ద్వంసం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రం లీకేజీ చేసి 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన దోషులను కఠినంగా శిక్షించాలని, నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ పరీక్షను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం యాకయ్య, నర్సంపేట మండల అయితే యాకు, కార్యదర్శి పిట్టల సతీష్, గడ్డం నాగరాజు, దండుగుల అశోక్, సందీప్, సాంబరాజు, బాధరబోయిన యాదగిరి, పాలక పవన్, పిట్టల అజయ్, కమ్ముల, ఈశ్వర్, శనిగరపు రాజు, మేడి సారయ్య, గడ్డం సంజయ్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట, జూన్ 20, (ప్రభుతవార్త)



విదేశీ పర్యటనను ముగించుకొని స్వదేశానికి వచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. గత పది రోజులుగా అమెరికాలోని ఆటా సభలకు, కెనడాలోని వివిధ కార్యక్రమాలకు హాజరై నేడు స్వదేశానికి విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, జూన్ 20, (ప్రభాతవార్త)



కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా కొనసాగుతన్న నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లం నవీన్ అన్నారు. గురువారం గీసుగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. అడ్మిషన్స్ క్యాంపెనింగ్‌లో భాగంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యస్ అశోక్‌రావు, కళాశాల సిబ్బందిని కలిసారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు దోస్త్ మూడవ ఫేస్ 19-06-2024 నుండి 02-07-2024 వరకు జరుగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలోని విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రవేశం తీసుకోవాల్సిందిగా ప్రోత్సహించవలెనని ఆయన కోరారు. దోస్త్ మూడవ దశ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.ఏ.శ్రీనాథ్, టి.రమేష్, డా.బి. విష్ణుకుమార్, డా.ఐ. శివనాగ శ్రీను, జూనియర్ కళాశాలను సందర్శించారు.

## కాడెద్దును కాపాడిన మున్సిపల్ చైర్మన్

నర్సంపేట, జూన్ 20, (ప్రభాతవార్త)
పట్టణంలోని 23వ వార్డు పరిధిలో తాటేటి శ్రీనివాస్ అనే వ్యక్తికి చెందిన కాడెద్దు ప్రమాదవశాతు చిన్న బావి బొందలో పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న క్రమంలో సమాచారం తెలుసుకున్న మున్సిపాలిటీ చైర్మన్ గుంటి రజిని కిషన్ వెనువెంటనే మున్సిపల్ అధికారులకు, అగ్నిమాపక సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి ఘటన స్థలాన్ని పరిశీలించి సిబ్బంది సహాయంతో కాడెద్దును ప్రాణాలతో బయటికితీసి కాపాడారు. దీంతో చైర్మన్ గుంటి రజిని కిషన్ స్పందించిన తీరుకు జంతు ప్రేమికులు, రైతులు, పట్టణవాసులు అభినందనలు వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంట మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్, శానిటేషన్ ఇంచార్జ్ నాగరాజు, అగ్నిమాపక సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ కలెక్టర్‌కు కృతజ్ఞతాభినందనలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

నెక్కొండ, జూన్ 20, (ప్రభాతవార్త)



వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సత్యశారదా దేవిని ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొమ్ముల బాబు, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలపై స్పందించి పరిష్కరించాలని, ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను నిరుపేదలకు సక్రమంగా అందేవిధంగా కృషి చేయాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, జూన్ 20, (ప్రభాతవార్త)
50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు. అందిన సమాచారం మేరకు మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన కొమ్ము శివ, కొమ్ము చంద్రమౌళి వారి ఇంటి వద్ద అక్రమంగా నిల్వచేసిన 50 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అంతేగాక బియ్యాన్ని నూకలుగా మార్చే మిషన్‌ను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అఖిల భారత సర్వీసెస్ అధికారుల బృందాన్ని అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ దర్శన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన 2023 అఖిల భారత సర్వీసెస్ ఏడుగురు అధికారుల బృందం గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈసందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏడుగురు మంది అధికారుల బృందం జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు, కాళేశ్వరం దేవాలయం, సింగరేణి ఉపరితల ఘనిని సందర్శించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా అఖిల భారత



సర్వీసెస్ అధికారుల బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నక్క శివాజీ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రవేట్, కార్పోరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షల ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణకు చట్టం వెంటనే అముల చేయాలన్నారు. నిభందనలకు విరుద్దంగా ఆయా ప్రవేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్మి సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియమ నిభందనలను పాటించని ప్రవేట్ యాజమానులపై చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, వెంటనే డీఈఓ, ఎంఈఓలను నియమించాలని కోరారు. మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి నాణ్యత లేని ఆహారంను అందిస్తున్న విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాలిగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్, తరుణ్ పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలంతో కార్మికులకు నష్టం

భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయటం ద్వారా బొగ్గు ప్రాజెక్టులను బడా ప్రవేట్ సంస్థలకు అప్పగించి ప్రభుత్వ బొగ్గు రంగ సంస్థలను నిర్వీర్యం చేయటమే కాక కార్మికుల హక్కులను ఉపాధి అవకాశాలను లేకుండా చేయటం జరుగుతుందని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణిని ప్రవేటీకరణ చేయమని ప్రకటిస్తూనే తెలంగాణలోని బొగ్గు ప్రాజెక్టులను సింగరేణికి కేటాయించకుండా వేలంలో పెట్టారని, ఈ వేలంలో సింగరేణి పాల్గొనకుండా ఆంక్షలు పెట్టారని ఆరోపించారు. దేశంలోని వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను దేశ, విదేశీ సంస్థలకు మోడీ ప్రభుత్వం కారు చౌకగా అమ్మి వేస్తుందన్నారు. సింగరేణి కార్మికుల హక్కులు, సౌకర్యాలు కల్పించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఏబూసి ఆగయ్య, వేణుగోపాల్, మండ సంపత్, కృష్ణ, కే రాజయ్య, కోమురయ్య, భరత్, భద్రయ్య, సుధాకర్, సజ్జనపు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త



నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించి 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆద్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆతుకూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, వంగాల విజయలక్ష్మి, నవీన్, మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాలను లీక్ చేయటం వలన ఎన్నడూ లేని విధంగా 67 మందికి టాప్ ర్యాంకులు వచ్చాయని అన్నారు. కేవలం హర్యానాలో ఒకే సెంటర్‌లో రాసిన ఎనిమిది మందికి టాప్ ర్యాంకు రావటం దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. ఎన్‌టిఏ నిర్లక్ష్యం మూలంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ నాశనం అయిందని, తక్షణమే ఇందుకు కారణమైన నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీ విషయంలో జుడిషియల్ విచారణ జరిపించాలని, వైద్య విద్య ప్రవేశ పరీక్షను ఆయా రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు.

## అసత్యపు ఆరోపణలపై విచారణకు సిద్దంగా ఉన్నాం

భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త

ట్రేడ్ యూనియన్ ముసుగులో అసత్య ఆరోపణలు చేస్తున్న విషయంలో విచారణ సిద్దంగా ఉన్నామని కే సతీష్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీసెస్ సంస్థ గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. భూపాలపల్లికి చెందిన ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ గతకొంత కాలంగా డబ్బులు డిమాండ్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేయటం జరుగుతుందని, అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవిషయంలో ఎటువంటి విచారణకు అయినా సిద్దంగా ఉన్నామని ప్రకటించారు. తమ సంస్థను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఇవ్వని తరుణంలో ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వివరణ ఇచ్చారు. గతంలో మున్సిపాలిటికి సెక్యూరిటి గార్డులను పెట్టినప్పుడు ఆరోపణలు వస్తే జీఎం విచారణ జరిపించి మా సంస్థకు ఆర్డర్ లేటర్ ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా ఆర్జీ 2లో విజిలెన్స్ విచారణ చేసి నిజాయితి గల సంస్థగా గుర్తించి అనుమతి ఇవ్వటం జరిగిందని, మా సెక్యూరిటి సంస్థ పారదర్శకతను సహించలేని ట్రేడ్ యూనియన్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని , ఈ విషయంలో ఎటువంటి విచారణకు అయినా సిద్దంగా ఉన్నామని ఆ ప్రకటనలో వెల్లడించారు.

## ఘనంగా 13వ వార్షికోత్సవం

భూపాలపల్లి, జూన్20, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అద్యక్షులు లట్ట రాజబాబు, మాజీ అద్యక్షులు సురభి రమేష్ ఆద్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు కుదురుపాక కృష్ణమాచార్యులు, అర్చకులు శివలచే అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం జయ్యారపు సమలత కుమార స్వామి దంపతులతో నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదానం చేయగా కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, ఎడ్ల హరీష్, శ్రీను, చంద్రయ్య, వేణు, బ్రహ్మం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టులో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ

చిట్యాల, జూన్ 20, ప్రభాతవార్త




మండలంలోని నైన్‌పాక శివారులో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి ఆగష్టు నెలలో భూమి పూజ చేయనున్నట్లు సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గండ్ర గౌతమ్ రెడ్డి, అన్నారు. గురువారం ఆయన నైన్‌పాక గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల కిందట రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట స్థిర రాబడి ఉన్న పంట అని అప్పటికే అశ్వరావుపేటలో సాగు చేస్తున్న రైతుల వద్దకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి రైతులను తీసుకెళ్లి కంపెనీని సందర్శించి పంట గురించి వివరించడం జరిగిందని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ చట్టంకు లోబడి సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా మొక్కలు అందజేయడం మొదలుకొని పంటను కొనే బాధ్యత కూడా తీసుకుంటామని తెలిపారు. చాలా మంది రైతులు ఫ్యాక్టరీ కడుతారా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, రైతులందరిని పిలిచి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కడుతారా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, రైతులందరిని పిలిపించి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఆగష్టు నెలలో భూమి పూజల చేస్తామని రైతులు ఎవరూ ఎటువంటి అనుమానాలకు, ఆపోహలకు లోను కావద్దని 2025 జూన్ వరకు మండలం నైన్‌పాక గ్రామంలో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని గౌతమ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈసంవత్సరం కూడా అక్టోబర్, నవంబర్ నుండే ఆయిల్ పామ్ పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కంపెనీ ద్వారానే పంట కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయిల్ ఫామ్ సాగుతో ప్రతి నెల స్థిర ఆదాయం పొందవచ్చని తెలిపారు.

## ఆర్టీసి బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు శుభవార్త

ప్రభాతవార్త- బాలసముద్రం:



హనుమకొండ నుండి ఉప్పల్ ఎక్స్‌రోడ్డు వరకు ఆర్టీసి డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు హనుమకొండ ఆర్టీసి డిపో మేనేజర్ ధరమ్ సింగ్ శుభవార్త తెలిపారు. ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు హనుమకొండ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్డు వరకు డిలాక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీసి డ్రాలో గెలుపొందిన ముగ్గురు మహిళలకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేస్తామని డిపో మేనేజర్ ఒక ప్రకటణలో తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని హనుమకొండ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్డు వరకు డిలాక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలు తమ టికెట్ వెనుక పేరు, అడ్రస్, సెల్ నెంబర్ రాజి డ్రైవర్ సీటు వెనుక ఉన్న లక్కీ డిప్ బాక్స్‌లో వేయవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు. గెలుపొందిన ముగ్గురు మహిళా విజేతలకు టికెట్ వెనుక వారు రాసిన సెల్ నెంబర్‌కి ఫోన్ ద్వారా తెలియజేసి బహుమతి అంజేయబడుతుందని హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని హన్మకొండ ఉప్పల్ రూట్ డీలాక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలు ఉపయోగించుకొని ఆర్టీసిని ఆధరించాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

మరిపెడ,జూన్20,ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధికంగా ఫీజులు, నోట్‌బుక్స్, యూనిఫాం పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు అన్నారు. గురువారం జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా మున్సిపాలిటి కేంద్రంలోని మోడల్ కళాశాలలో హాస్టల్ వసతి లేక



విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలకు సుదూర ప్రాంతాల నుండి మద్యతరగతికి చెందిన విద్యార్థినిలు కళాశాలకు వచ్చిపోవడానికి సరైన బస్సు సౌకర్యం లేక విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. మండలకేంద్రంలో ఇంచార్జ్ ఎంఈవోలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సందీప్, మోహన్, ప్రణయ్, సన్ని, సుధీర్, లెనిన్, శ్రీను, సతీష్, కాంతి తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, బ్యాగుల పంపిణీ

కురవి,జూన్29,ప్రభాతవార్త



మండలంలోని రాజోలు గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు డెస్టిని ఫౌండేషన్ కిషన్ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డెస్టిని సంస్థ బాధ్యులను పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి అధికారులు కృషిచేయాలి

-జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త



షెడ్యూల్డ్ తెగల, వారి ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషిచేయాలని జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేవిధంగా చూడాలన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారులు ఉన్నాయని ఏ చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం చేయరాదన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు చూడాలన్నారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాలు బాధితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, ఏఎస్పి చెన్నయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డిడి ఎర్రయ్య, డియంహెచ్‌వో కళావతిబాయి, ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి, డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్

మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త



గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్‌లో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని వారి సమస్యలను పరిష్కరించాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీకమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజి గిరిజన భూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, వారి బినామిలపై అట్రాసిటి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. గిరిజన జాతి పట్ల వివక్ష చూపుతున్న డిఈవో రామారావును సస్పెండ్ చేయాలన్నారు. జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లు, కాళాశాలలను, పర్మిషన్ లేని విద్యాసంస్థలను రద్దు చేయాలన్నారు. ఆయన వెంట బానోత్ అనసూర్య, రాధ, పద్మ, మంగ, భూక్య శ్రీను తదితరులు ఉన్నారు.

## 24వ వార్డులో నులిపురుగుల నివారణ దినోత్సవం

-మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న

మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపాలిటి పరిధిలోని 24వ వార్డు ఇందిరానగర్ పాఠశాలలో విద్యార్థులకు మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. ఏడాది నుండి 19ఏళ్ల వయసు ఉన్న వారు ఈ మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. డాక్టర్ నర్మద, డాక్టర్ శివ, ఏఎన్ఎం దీన్‌దయాళ్, మార్నేని కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మోహన్, అంగన్వాడి టీచర్ రమాదేవి, కళ, ఉపేంద్ర, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలి

మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త



విద్యార్థులం దరు నులిపురుగుల మాత్రలు వేసు కోవాలని జమాండ్లపల్లి పాఠశాల ప్రధానో పాధ్యా యులు జి.కిషన్‌నాయక్ అన్నారు. గురువారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను అందజేశారు. అనంతరం కంబాలపల్లి ఆర్‌బిఎస్‌కె మొబైల్ హెల్త్ టీం ఆధ్వర్యంలో డాక్టర్ కుమార్, ఫార్మసిస్ట్ లక్ష్మిలు పాఠశాలలోని బాలబాలికలందరికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి చందన, ఉపాధ్యాయ బృందం ప్రభావతి, దేవి, మహేశ్వర్, సరిత, మంజుల, ఆశా వర్కర్లు హసీనాబేగం, చంద్రకళ, ఆర్.పి అనిత తదితరులు పాల్గొన్నారు.

## 26న పట్టుబడిన వాహనాల వేలం

మహబూబాబాద్,జూన్20,ప్రభాతవార్త

జిల్లాలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషన్ జి.అంజన్‌రావు, డిపిఈవో బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు ఈ నెల 26న వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు వాహన ధరలో 50శాతం డిడి తీయించాలన్నారు. ఆసక్తి గల వారు వేలం పాట కంటే ఒక రోజు ముందుగా 25న కార్యాలయానికి వచ్చి వాహనాలను చూసుకొని వాహన ధరలో 50శాతం డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఆఫీసర్ మహబూబాబాద్ పేరుమీద డిడి తీసుకోవాలన్నారు. వాహనాన్ని తీసుకొని యెడల డిడిలను తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 26న ఉదయం 11గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ నందు నిర్వహించే వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,జూన్20,ప్రభాతవార్త

కార్మికవర్గానికి వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్నలు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలో సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మాణం చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.27వేలు నిర్ణయించాలన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తే ఆ పార్టీకి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.డి జబ్బార్, లక్ష్మయ్య, కృష్ణ, ఏకాంబరం, వేణు, రాము, సైదులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త

మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు గురువారం ఆర్థిక సహాయం అందించారు. వరంగల్‌లోని పోచమ్మమైదాన్‌కు చెందిన కందుల క్రాంతి ఇటీవలే గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు అనంతసాగర్‌లోని ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజి 2007-11 విద్యా సంవత్సరం బీటెక్ మిత్రులు విచారం వ్యక్తం చేశారు. తన మిత్రుడు క్రాంతి మృతిపట్ల వారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు సహాయంగా మృతుడి తల్లిదండ్రులకు రూపాయలు 48వేలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, ఉమాశంకర్, పులుచేరు రాజేందర్, నరేష్, రాజేష్, సంతోష్, రిజ్వాన్, రంజిత్, సదానందం, గణేష్, బండి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నెక్కొండ, జూన్ 20, ప్రభాతవార్త

నెక్కొండ మార్కెట్ చైర్మన్‌గా చార్జ్ తీసుకున్న రావుల హరీష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డికి, దొడ్డ విజయ్‌కి రావుల మైపాల్‌రెడ్డికి తాళ్లూరి నరసింహస్వామికి దూదిమెట్ల కొమురయ్యకి కొత్తపెల్లి రత్నంకి బొమ్మరబోయిన రమేష్‌కి, కందిక సుమలతకి, మహ్మద్ ఖలీల్‌కి, కొనుసోతు నైజాంకి పాలకవర్గానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, రావుల నర్సింహారెడ్డి, తాళ్లూరి తిరుపతి, ఎన్ఎస్‌యూఐ బోడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

నెల్లికుదురు, జూన్ 20, ప్రభాతవార్త

కలుషితమైన నేల ద్వార సంక్రమించే సూక్ష్మజీవులతో 1నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలు రక్తహీనత,పోషకహార లోపం, శారీరక, మానసికంగా బలహీనపడటం వంటి లోపాలు రాకుండా అరికట్టడానికి ఇచ్చే మాత్రలే అల్బెండజోల్ మాత్రలు అని స్థానిక డాక్టర్





వంశీక్రిష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల వ్యాప్తంగా ఉన్నటువంటి 1నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలు 12163కుగాను 9974మందికి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు,ఇండ్లలో ఉన్న చిన్నారులకు ఈ మాత్రలు పంపిణీ చేయగా, మిగితా వారికి త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బాలరాజు,నెల్లికుదురు ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,ఎంపిఒ పార్థసారథి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌లతో పాటు అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు** : మండలంలోని హరిపిరాల గ్రామ జిల్లా పరిషత్ సెంకడరీ పాఠశాలలో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పపింణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆహారం,ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛమైన నీరు,వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.పరిసరాలను పరిశుభ్రముగా ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవి,సుధాకరా చారి,చంద్ర ప్రకాష్, మధుకర్, రాజేశ్వర్,కుమార్,శంకర్,సంపత్,నారాయణ,సంపత్ కుమార్ ,మహేందర్, రవీందర్, శ్రీనివాసులు, రాజు,రవి,సతీష్,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేట** : నులిపురుగుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు దంతాలపల్లి పిహెచ్‌సి డాక్టర్ చైతన్య అన్నారు.ఈ మేరకు మండలంలోని వివిద గ్రామాల్లో ఉన్నటువంటి పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల్లో 1నుండి19సంవత్సరాల వయస్సున్న పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ అనంద్‌బాబు,వైద్య సిబ్బంది బాలాజీ, సత్యనారాయణ,వైద్యులు అన్వేష్, ఏఎన్‌ఎంలు,అశాలు తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లి** : మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో నులిపురుగుల మాత్రలను స్థానిక ఎంపిడిఒ విక్రంరామ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఒ అప్పర్‌పాష,ఎచ్ఎం వేణుమాదవ్‌రెడ్డి, ఎఎన్ఎం కళావతి,అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిషేదిత గడ్డిమందును పట్టుకున్న అధికారులు

దంతాలపల్లి,జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలోని ఆగ్రోస్ సేవాకేంద్రంలో ప్రభుత్వం అమ్మవద్దని నిషేదించిన గడ్డిమందు గ్లైఫోసిట్‌ను 26లీటర్లు స్థానిక ఎస్సై కరుణాకర్,మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్ ఆధ్వర్యంలో గురువారం పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏఈఓ దీక్షిత్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పి ధరలకే ఎరువులను విక్రయించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు

నెల్లికుదురు, జూన్ 20, ప్రభాతవార్త



ఫర్టిలైజర్స్ దుఖానాల నిర్వాహాకులు రైతులకు ఎమ్మార్పి ధరలకే ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్,లక్ష్మి ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్స్, ధనలక్ష్మి ఫర్టిలైజర్స్‌తోపాటు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ ఫర్టిలైజర్ దుఖానాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డితో కలిసి సందర్శించి,పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ...అయా పర్టిలైజర్ దుఖానాలలో ఉన్నటువంటి డిఏపి,యూరియ నిల్వలను అయా దుఖానాలలో ఉన్న స్టాక్ రిజిస్టర్‌లతో సరిచూశామన్నారు.ఎరువులను ఎమ్మార్పి ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తే వారిపై ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియచేశారు.

## నల్లా కనెక్షన్ల సర్వే వేగవంతం చేయాలి:జడ్పీసీఈవో

చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త



గ్రామాల్లో నల్లా కనెక్షన్ల సర్వే వేగవంతం చేయాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వే కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. ఈ మేరకు జడ్పీసీఈవో గురువారం పాపయ్యపేట, లింగగిరి తదితర గ్రామాలను సందర్శించారు. సర్వే ఎలా కొనసాగిస్తున్నారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క ఇళ్లు తప్పిపోకూడదన్నారు. ప్రతి కుటుంబానికి సురక్షితమైన త్రాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని గ్రామపంచాయతీలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గోవిందరావు, ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ మంగిన్యనాయక్, ఎంపివో శ్రీధర్‌రాజుతో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆటో డ్రైవర్ కుటుంబానికి తోటి మిత్రులు గురువారం చేయూత నందించారు. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ హంస శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు తోటి ఆటో కార్మికులు ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతు బాధ్యతగా వారి కుటుంబానికి రూపాయలు 30వేల ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు గుర్రం బిక్షపతి, ఉపాధ్యక్షులు పైనాల రాజేష్, గౌరవ అధ్యక్షులు బండారి సత్యం, శేఖర్, ఉపేందర్, రమేష్, రాజు,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ప్రత్యక్ష పద్ధతిన పదోన్నతులు నిర్వహించాలి : టిపిటిఎఫ్

నెల్లికుదురు, జూన్ 20, ప్రభాతవార్త



ప్రత్యక్ష పద్ధతిన పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత అన్నారు.బుధవారం మండలంలోని ఆలేరు జడ్పిఎచ్ఎస్ పాఠశాలలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా,ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సందర్భంగా మాట్లాడుతూ...ప్రస్తుతం ప్రభుత్వం అన్‌లైన్ ద్వార నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వలన ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లిందన్నారు.ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా, ఉపాధ్యాయుడు ఏ సబ్జెక్టులో పదోన్నతికి సంసిద్ధతతో ఉన్నారో తెలుసుకోకుండా ఇలా ఆన్‌లైన్ ప్రక్రియను చేపట్టడం సరికాదని,ప్రత్యక్ష పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె బిక్షపతి,బి బిక్షపతి, జయప్రకాష్, అనిత, స్రవంతి,హరిష్,ఇమామ్,ఉదయ్ కిరణ్,ప్రవీణ్ కుమార్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుకవేలం

నర్సింహులపేట, జూన్ 20, ప్రభాతవార్త

అక్రమంగా నిలువ ఉంచిన అక్రమ ఇసుక డంపులను వేలం పాట నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రెవిన్యు,పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంనకుగాను మండలంలోని కౌసల్యదేవిపల్లిలో నిల్వ ఉంచిన 15ట్రాక్టర్ల ఇసుకను అదే గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి రూ.27750లకు, బొజ్జన్నపేటలోని 22ట్రాక్టర్ల ఇసుకను విస్సంపెల్లి అనీలన రూ.40700లకు పాటను దక్కించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్ఐ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా,లేకపోయినా ప్రజల కష్టసుఖాలే ముఖ్యం

నర్సింహులపేట, జూన్ 20, ప్రభాతవార్త



తనకు పదవి ఉన్నా,లేకపోయినా డోర్నకల్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలే ముఖ్యమని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.గురువారం మండలంలోని కొత్తతండాలో భూక్య ఉసాని మృతి చెందటంతో మృతదేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. నాయకులు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## టీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ పాఠశాలలో టీజీటీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. పాఠశాలలోని మ్యాథ్స్ గణిత శాస్త్రం టీజీటీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఆసక్తి నిరుద్యోగులు, విద్యావంతులు ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూ, డెమో ఈ నెల 24న నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు పోస్టుకు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆ యువకుడిది హత్యా ఆత్మహత్య

## -ఎటు తేల్చని పోలీసులు

నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగించే ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని వల్లభ్‌నగర్ ఏరియాకు చెందిన కందకట్ల అజయ్(19) వృత్తిరిత్యా కూరగాయల వ్యాపారం చేసేవాడు. బుధవారం తెల్లవారి ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఇదిలా ఉండగా అజయ్‌కి రీల్స్ చేసే అలవాటు ఉండేదని గతంలో కూడా కొన్ని రీల్స్ చేశాడని ఈ క్రమంలో బుధవారం రాత్రి ఫ్రిజ్‌మీద సెల్‌ఫోన్ పెట్టి ఉరివేసుకుంటూ సెల్‌ఫోన్‌లో వీడియో తీసుకోవాలనే ఉద్దేశంతో ఉరివేసుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా మెడకు తాడు బిగుసుకొని మృతిచెందాడనే అనుమానం వ్యక్తం అవుతుంది. కూరగాయల వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగించే అజయ్ రీల్స్ తీయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే అసలు అజయ్ తనకు తాను ఆత్మహత్య చేసుకున్నాడా..? లేక ప్రమాదవశాత్తు రీల్స్ చేస్తుంటే మెడకు ఉరిపడిందా...? ఎవరైనా హత్య చేశారా అనే అనుమానం ఉండటంతో పోలీసులు సైతం అజయ్ మృతిని అనుమానస్పదంగా భావిస్తున్నారు. మృతిచెంది 24 గంటలు దాటినప్పటికి పోలీసులు మాత్రం ఎటు తేల్చలేక పోతున్నారు.

## యోగ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :

భారతదేశంలో యోగ ప్రాచీన కాలం నుంచి అమలులో ఉందని, యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని, ప్రస్తుతం షుగర్, బీపీ, కంటిచూపు మందగించడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారదరికి యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అన్నారు. జూన్ 21న జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గురువారం కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులకు యోగ అభ్యసన కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో నిత్యం మనం ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానమైనది ఆరోగ్యసమస్య అని, ఈ సమస్యను అధిగమించుటకు నిత్యం యోగా చేయడం వల్ల మానసిక, శారీరక రోగాలను తగ్గించుకోవచ్చని, విద్యార్థులు యోగాను నిత్యం తమ తమ ఇంట్లో చేసుకోవచ్చన్నారు. యోగాకు భారతదేశం నిలయమన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువారం శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన యోగా శిక్షణ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు సర్వరోగ నివారణ యోగ



దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులకు, విద్యార్థులకు యోగా శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్టర్ అశోక్‌బాబు, ఎన్ఎస్ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ గిరిప్రసాద్, లైబ్రేరియన్ అధికారి నర్సయ్య, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, డాక్టర్ ఆదిరెడ్డి, ప్రవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :

కేయూ జాతీయ సేవాపథకం, విశ్వవిద్యాలయ యోగాసెంటర్ సంయుక్త నిర్వహణలో ఈనెల 21న ఉదయం 6గంటలకు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, యోగా సెంటర్ సంచాలకులు ఆచార్య ఎస్.జ్యోతి, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎటీబీటీ ప్రసాద్, విద్యాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రణధీర్‌రెడ్డి, నెహ్రూయువకేంద్ర అధికారి సిహెచ్.అన్వేష్, భండారి అష్టాంగ యోగ సేవాసమితి నిర్వాహకులు భండారి మొగిలయ్య హాజరవుతారన్నారు. కార్యక్రమానికి బోధనా బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు వలంటీర్లు పాల్గొనాలని, జాతీయ సేవాపథకం సమన్వయ అధికారి కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు కోర్టు ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు వారి ఆదేశానుసారం భువనగిరి కోర్టు ఆవరణలో శుక్రవారం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి మాధవి లత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్, రామచంద్ర, మిషన్ సంస్థ యోగా, ధ్యాన బోధకులు పాల్గొంటారు..

## డిఎస్సీ నిర్వహణ షెడ్యూల్‌పై స్పష్టత ఇవ్వాలి

కేసముద్రం, జూన్ 20, ప్రభాతవార్త

డిఎస్సీ నిర్వహణ షెడ్యూల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టతనివ్వాలని మండలానికి చెందిన పలువురు నిరుద్యోగ విద్యావంతులు కోరారు. ఇటీవల టెట్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రిపరేషన్ గడువు పొడిగించాలని, టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ నేపథ్యంలో కొత్తగా ఏర్పడే 9వేల ఉపాధ్యాయ ఖాళీలను ప్రస్తుత డిఎస్సీకి జత చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత డిఎస్సీకి అనుబంధంగా రాష్ట్ర వ్యాప్తంగా 25వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. టెట్ పరీక్ష నిర్వహణ అనంతరం వచ్చే నెల 17 నుండి డిఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ పరీక్షల షెడ్యూల్ జారీలో జాప్యం చేస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. కొత్తగా టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు డిఎస్సీకి ప్రిపేర్ కావడానికి సమయం తక్కువగా ఉన్నందున అభ్యర్థులకు నష్టం జరగకుండా డిఎస్సీ పరీక్షల నిర్వహణను మరో మూడు నెలల పాటు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంగట్లో సరుకుల్లా మారిన విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

### -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖకారులు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న చైతన్య హై స్కూల్స్‌లో పర్మిషన్ లేకుండా నోట్ బుక్స్, యూనిఫార్మ్స్, టై, బెల్టు, పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు అమ్ముతుండగా సమాచారం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ధర్నా చేయడంతో స్పందించిన ఎంఈఓ సీజ్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. విద్యను అంగట్లో సరుకుగా చేసుకుని, విద్య వ్యాపారంగా చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో, ప్రైవేటు పాఠశాలకు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి పర్మిషన్ లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రైలునుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి రైలునుంచి జారిపడి మృతిచెందిన సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యశ్వంతాపూర్ గోరక్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నుంచి ప్రమాదవశాత్తు మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో కిందపడడంతో సుమారు 30ఏళ్ల వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుడి కుడిచెయ్యి శామన్‌లాల్ అని పచ్చబొట్టు ఉందని, ఛాతిపైన కుడివైపు పుట్టుమచ్చ, మృతుడు ముస్లింగా ఉన్నాడని జీర్పీ పోలీసులు హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వివరాలకోసం 8121703798 / 9010100953 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## దూరవిద్య పరీక్షలను పరిశీలించిన కేయూ రిజిస్టర్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :



కేయూ దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షలను గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహాచారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి పరిశీలించారు. ఈసందర్భంగా రిజిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## మండలంలో టాబ్లెట్ల పంపిణీకి ఎంపీపీ శ్రీకారం

రాజాపేట ప్రభాతవార్త:

ఆల్బెండజోలు మాత్రల పంపిణీ మండల వ్యాప్తంగా గురువారం ఆల్బెండజోలు మాత్రల పంపిణీ కార్యక్రమమును ఎంపీపీ గోపాగాని బాలమణి, తహసిల్దార్ దామోదర్ల పీహెచ్‌సిలో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ.. ఈ మాత్రలు 1 – 19 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న పిల్లలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో పంపిణీ చేయడబడుతుందన్నారు. ఈ మాత్రలు నులిపురుగుల నివారణ కోసం ఉపయోగ పడుతుయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, జయలక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఫార్మాసిస్ట్ జానకిరామ్, ఎల్.టి.శ్రీకాంత్, అనిత తదితరులు ఉన్నారు.

# ముంపు ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి**

మండల పర్యటనలో భాగంగా అయన భాద్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి మండలంలో కలెక్టర్ దివాకర టిఎస్ పర్యటించారు ఈసందర్భంగా ముందుగా అయన వర్షాకాలం ముంపుకి గురి అయ్యే ప్రాంతాలను పరిశీలించిన అయన ప్రధానంగా ఎక్కడ ముంపుకి గురి అవుతాయి అరా తీసారు ముంపుకి గురిఅయ్యే ప్రాంతాలు అయిన కంకలవాగు, బల్లకట్టువాగు, పాలెంప్రాజెక్ట్లను క్షేత్రస్ధాయిలో పరిశీలించారు ప్రవాహ ఉధృతి,నీటి నిల్వ సామార్ధ్యం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అధికారులు వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి అని వాగులు పొంగి రహదారులపై రాకపోకలకి ఆటంకం ఎర్పడితే పడవలను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని గర్భిణి స్త్రీల వివరాలు ముందుగానే సేకరించి డెలవరి సమయానికి వైద్యశాలకి తరలించే విధంగా చూడాలని అలాగే లోతట్టు ప్రాంతాల్లో ఉండే గ్రామస్తులని వెంటనే దగ్గరలో ఉండే ఎత్తైనా ప్రాంతాలకి తరలించాలని వరదల సమయంలో



ప్రాణనష్టం,జంతు నష్టం జరగకుండా చూడాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందని గ్రామాల దగ్గర ప్రవహించే వాగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని వాటిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడలన్నారు.అయన కంకలవాగు పరిశీలనకి వచ్చే సరికి మండల కేంద్రంలోని కంకలవాగులో వ్యర్ధాలు పడివేయడంతోపాటు దుర్గంధం వెదచల్లడంతో అయన అధికారులని



హెచ్చరించారు స్ధానికులకి తెలియజేసి వ్యర్ధాలు ఇందులో పడివేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం మండల వ్యాప్తంగా కోనసాగుతున్న మిషన్ భగీరధ సర్వే కార్యక్రమంను అకస్మికంగా తనిఖీ చేశారు మిషన్ భగీరధ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్‌తో మాట్లాడుతూ సర్వే సమయంలో వివరాలు నమోదు చేసే క్రమంలో ఎటువంటి తప్పులు,పోరపాట్లు జరగకుండా చూసుకోవాలని సర్వే సమయంలో ఇబ్బందులు తలెత్తితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలని మిషన్‌భగీరధ నీరు సక్రమంగా వస్తుందా లేదా,నల్లాల పనితీరు,కలుషితమైన నీరు వస్తుందా, కుటుంబసభ్యులకి సరిపడ నీరు అందుతుందా లేదా అనే అంశాలను గ్రామస్తులని అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో అయన వెంట మండల ప్రత్యేకాధికారి స్వర్ణలత,తాహశీల్దార్ వీరభధ్రప్రసాద్,ఎంపిడివో రాజేంద్రప్రసాద్,ఎంపివో హనుమంతరావు,మిషన్ భగీరధ డిఈ వెంకటసతీష్,ఏఈ శ్రీనివాసరావు,సిఐ బండారి కుమార్,ఎస్సై కోప్పుల తిరుపతిరావు తదితరులు పాల్గోన్నారు.



# 27 వరకు మౌలిక సదుపాయాల కల్పన పనులను పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల కల్పన పనులను ఈనెల 27 వరకు పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిపై విద్యా, పంచాయతీ రాజ్, గిరిజన, ఇంజనీరింగ్, టిజిఈడబ్ల్యూఐడిసీ ఇంజనీరింగ్ అధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 265పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మత్తుల పనుల పర్యవూక్షణకు పంచాయతీరాజ్, గిరిజన, టీజీఈడబ్ల్యూఒడిసి ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. మండలాల వారీగా పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన ఈనెల 27 వరకు పనులు పూర్తీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు పున:ప్రారంభమై వారం గడుతస్తున్న ఇంకనూ పనులు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులపై



మరింత ఫోకస్ చేయాలని, వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, పిఆర్ ఈఈ దిలీప్, టిజిఈడ బ్ల్యూఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజ నీరింగ్ అధికారి వీరభద్రం, ఆయా శాఖల డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రారంభం

**- నులిపురుగుల సంక్రమణకు అల్బెండజోల్ మాత్రలతో అడ్డుకట్ట**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*



నులిపుగులు నిర్మూలన మాత్రలు చిన్నారుల్లో రక్తహీనతను నియంత్రిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని హన్మకొండ రోడ్డులోగల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ 1నుంచి 19సంవత్సరాల వయసుగల పిల్ల లందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలను తప్పని సరిగా వేసుకోవాలని సూచించారు. పిల్లల్లో నులిపురుగులు ఆరుబయట వట్టికాళ్లతో ఆడుకోవడం, చేతులు శుభ్రపరచకుండా ఆహారం తీసుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం ద్వారా వ్యాపిస్తుందని పేర్కొ న్నారు. నులిపురుగుల సంక్రమణ వల్ల చిన్నారుల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని వివరించారు. దీంతో పిల్లల్లో ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం తగ్గుతుందన్నారు. విద్యార్థులు చేతులను ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డాక్టర్‌చే చేతుల పరిశుభ్రతా విధానం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు (అల్బండజోల్)ను వేశారు. ఈకార్య క్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్‌రాజ్, డీడబ్ల్యుఓ జయంతి, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ రవీందర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ శ్రీతేజ, రెహ్మాన్, జయపాల్‌రెడ్డి, రఫిక్, ఆర్బీఎస్కె సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టీజీటీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*చెన్నారావుపేట, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాబాద్ పాఠశాలలో టీజీటీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. పాఠశాలలోని మ్యాథ్స్ గణిత శాస్త్రం టీజీటీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఆసక్తి నిరుద్యోగులు, విద్యా వంతులు ఈ నెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూ, డెమో ఈ నెల 24న నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు పోస్టుకు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్‌లలో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలి

**-ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం**

**-చదువు కొనలేని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిందాం**

**-భవిష్యత్ తరాలకు సరస్వతి కుసుమాలను అందిద్దాం**

*నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త*

ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో కూడిన కార్యక్రమాలు చేపట్టి ఏర్పాటు చేసినప్పటికి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కాకపోవడం విద్యార్థుల సంఖ్య తగ్గడం బాదాకరమని పాలకులు, విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో వసతి గృహాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లానే కాక రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఇలాగానే ఉంది. ప్రభుత్వ స్కూల్ కాంప్లెక్స్‌లలో వసతి గృహాలను ఏర్పాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గ చూపుతారని పలువురు విశ్లేషకుల మాట. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు మండల కేంద్రంతో పాటు నందిగామ, మేడపల్లి, శనిగరం, నారక్కపేట, రంగాపురం, ముచ్చింపుల, గ్రామాలలో ఉన్నప్పటికి ఇందులో మూడు పాఠశాలలు నల్లబెల్లి, మేడపల్లి, నందిగామ, స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లో మాత్రమే వంద నుండి 150 లోపు విద్యార్థుల సంఖ్య సుమారుగా కొనసాగుతంది. మరో పాఠశాలలైనటువంటి నారక్కపేట, రుద్రగూడెం, శనిగరం, రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 40 మంది విద్యార్థులలోపు సంఖ్య ఉండటం గమనార్హం. మరో పాఠశాల ముచ్చింపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 0 విద్యార్థులు ఉండి పాఠశాల వెల వెల పోవడం బాదాకరమని పలువురు మేధావులు విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులచే గ్రామాల లోని పట్టణాలలోని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నప్పటికి ప్రభుత్వ పాఠ శాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య పెరగకపోవడం బాదాకరం. ఈ తరుణంలో స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల్లోనే ప్రభుత్వ హాస్టల్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు, చదువు 'కొనలేని' విద్యార్థుల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని దీంతో రాభోయే తరాలకు సరస్వతి విద్యా కుసుమాలను అనేకంగా అందించడం జరుగుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వసతి



గృహం ఉండటం చేత కేవలం బాలికలే సుమారు 300 మంది విద్యార్థులు ఉండటం అదేవిధంగా మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో సైతం హాస్టల్ వసతి ఉండటం చేత 300 మంది విద్యార్థులు విద్యనభ్యాసించడం ఆనందం కలిగిస్తుందని తద్వారా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో హాస్టల్ వసతులను ఏర్పాటు చేస్తే ఇదే తరహాలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు పేర్కొంటున్నారు. మండలంలోని మండల కేంద్రంతో పాటు మేడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్‌లుగా గుర్తించడం చేత ఈ పాఠశాలల్లో సుమారు 120 నుండి 150 మంది విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారు. తక్కువ విద్యార్థులు గల పాఠశాలల్లోని విద్యార్థులను ఈ మూడు స్కూల్ కాంప్లెక్స్‌లలో హాస్టల్ వసతిని ఏర్పాటు చేసి అందులోకి మార్చడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ హాస్టల్ వసతి కల్పించి అవగాహన కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకున్న వాళ్లమవుతామని చదువు కొనలేని పేద విద్యార్థులకు అనుభవం, అంకిత భావం, అర్హత గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యనందించి ఆ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తీర్చిదిద్దగలుగుతామని పలువురు మేధావులు, విద్యావంతులు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టిపెట్టి స్కూల్ కాంప్లెక్స్‌లు గల ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్ వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తే పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తారని పలువురు తమ అభిప్రాయాలను ప్రభాతవార్తతో వ్యక్తం చేశారు.